ఈనాడు కర్నూలు

గురువారం 31 ఆగస్టు 2017 16 పేజీలు

నగరపాలక ఎన్నికలపై ఆశలు



సెప్టెంబరులోనే ఎన్నికల ప్రకటన వెలువడే అవకాశం!

కర్నూలు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల విజయం అధికార పక్షంలో నూతనోత్తేజాన్ని నింపింది. అదే ఉత్సాహంతో కర్నూలు నగరపాలక ఎన్నికలకు సిద్ధం కావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత ఏడేళ్లుగా పాలకవర్గం లేక పలురకాల ప్రతిబంధకాలు ఏర్పడుతున్నాయి. ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యం లేకపోవటం వల్ల ప్రగతి పనుల్లో ప్రణాళికా లేమి, పౌరసేవల అమలు లోపం, సమస్యల పరిష్కారంలో జాప్యం రివాజుగా మారింది. వాస్తవానికి మూడేళ్ల క్రితమే నగరపాలక ఎన్నికలకు నగారా మోగినా, స్థానికంగా మూడు గ్రామాల విలీనంతో న్యాయ వివాదాలు తలెత్తి ఈ ప్రక్రియ వాయిదా పడింది. ఎట్టకేలకు నగరానికి చెందిన కృష్ణయ్య అనే వ్యక్తి ఎన్నికల నిర్వహణ చేపట్టాలని ప్రజాప్రయోజన వ్యాజ్యం ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దానికి స్పందించిన న్యాయస్థానం సెప్టెంబరు 24, 2016లోపు ఎన్నికలను నిర్వహించాలని ఆదేశించింది. కానీ, స్థానికంగా ఉన్న ఇబ్బందులతో సంబంధిత వర్గాలు సకాలంలో ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లలేకపోయారు. దీంతో సంవత్సర కాలంగా ఎన్నికల ప్రక్రియ శ్రీకారం చుట్టుకోలేకపోయింది. నంద్యాల ఉప సమరం ముగియడంతో ఇక నగరపాలక ఎన్నికలపై దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు నగరపాలక కార్యాలయానికి, ప్రజాప్రతినిధులకు పరోక్షంగా సంకేతాలు అందాయి.

✦ అన్నీ అనుకున్నట్లు జరిగితే సెప్టెంబరు రెండో వారంలో ఎన్నికల ప్రకటన విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు వినికిడి. కొద్దిరోజుల క్రితమే నగరపాలక వర్గాల నుంచి ఇందుకు సంబంధించి ముందస్తు కసరత్తు పూర్తిచేశారు. వీటికి సంబంధించిన సమగ్ర వివరాలను ప్రభుత్వానికి నివేదించారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చుననే భావనతో నగరపాలక అధికారులు క్షేత్రస్థాయి పనులను పూర్తి చేసి పెట్టుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల గణనతో పాటు, డివిజన్ల రిజర్వేషన్లు సైతం దాదాపు ఖరారయ్యాయి. మొత్తం 51 డివిజన్లు ఉండగా, ఇందులో ఒకటి ఎస్టీకి రిజర్వు కాగా, ఎనిమిది డివిజన్లు ఎస్సీ, 17 డివిజన్లు బీసీ, 13 డివిజన్లు మహిళలకు, మరో 12 జనరల్‌గా కేటాయించే అవకాశం ఉంది. ఓటర్ల శాతాన్ని బట్టి అన్ని విభాగాల్లో అవరోహణ క్రమంలో డివిజన్లు రిజర్వు చేసే అవకాశం ఉంది. నగర పరిధిలో ప్రాథమిక అంచనా ప్రకారం 2.96 లక్షలు ఓటర్లు ఉన్నారు. 268 పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. మూడు నియోజకవర్గాల పరిధిలో నగరం విస్తరించగా కర్నూలు నియోజకవర్గంలో 37, పాణ్యం నియోజకవర్గంలో 11, కోడుమూరు నియోజకవర్గ పరిధిలో మరో మూడు డివిజన్లు ఉన్నాయి.

✦ ఏడేళ్లుగా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న చాలామంది దిగువశ్రేణి నేతలు ఈసారి నగరపాలక ఎన్నికల్లో తమ (మిగతా 2లో)

సమత మమత



*ప*రమత సహనం వహిస్తూ అందరూ అన్నదమ్ముల్లా మెలగాలని, సుఖశాంతులతో జీవించాలని అధికారులు సూచించారు. బుధవారం కర్నూలులో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ తదితరులు శాంతి కపోతాలను ఎగురవేశారు. 16లో

వివాదానికి తెర.. సొమ్ములతో ఎర..!

- కేసీ కాల్వ ఈఈ పోస్టుకు పోటాపోటీ..!!
- పుల్లారావును నియమిస్తూ ఉత్తర్వులు
- ప్రస్తుత అధికారి వెలుగోడు జలాశయానికి బదిలీ



కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: జలవనరుల శాఖలో జలకళతో పాటు నిధుల గలగల ఉన్న విభాగాల్లో పోస్టులకు భారీ డిమాండు నెలకొంది.. ఒకవైపు రాజకీయంగా పలుకుబడి... చేతినిండా సొమ్ము ఉండే విభాగం కావడంతో ఆ పోస్టు దక్కించుకునేందుకు ఎంత ఖర్చయినా చేసేందుకు వెనకాడడం లేదు. ఎంతటి పైరవీలకైనా సిద్ధపడుతున్నారు.. ప్రస్తుతం జిల్లాలో కేసీ కాల్వ ఈఈ పోస్టు విషయంలో ఇదే జరిగింది. ఈ పోస్టు దక్కించుకునేందుకు ఇద్దరు ఈఈల మధ్య నెలకొన్న పోటాపోటీకి బుధవారం తెర పడింది. జిల్లా అంతటా నంద్యాల ఉప ఎన్నికలో ఎవరు గెలుస్తారో అన్న ఉత్కంఠగా ఎదురుచూస్తే జిల్లాలోని జలవనరుల శాఖలో ఈ పోస్టు ఎవరికి దక్కుతుందోనని అంతే ఆసక్తిగా ఎదురుచూశారు. చివరికి పుల్లారావు దక్కించుకున్నారు. జలవనరులశాఖలో కొద్ది రోజులుగా వివాదం, ఆసక్తిగా మారిన కేసీ కాల్వ ఈఈ పోస్టు వివాదానికి తెర పడింది. ఎంతో కీలకమైన ఈ పోస్టు కోసం ఇద్దరు పోటీ పడ్డారు. విజయవాడలో మకాం వేసి ఎవరికి వారు రాజకీయ నేతలతో పైరవీలు చేశారు. ఉన్నతస్థాయి అధికారులకు విజ్ఞప్తులు చేసుకున్నారు. రెండేళ్లుగా కేసీ కాల్వ ఈఈగా పనిచేయాలని ఎంతో ఉత్సాహం చూపుతున్న నందమూరి పుల్లారావు ఎట్టకేలకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు తెచ్చుకున్నారు. బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు ఎస్ఈ చంద్రశేఖరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీ కాల్వ ఈఈగా పుల్లారావు 2014-15 లో ఏడాదిపాటు విధులు నిర్వర్తించారు. అనంతరం పోలవరం నాణ్యత విభాగం ఈఈగా బదిలీ అయ్యారు. అక్కడి నుంచి ఏడాది క్రితం వెలుగోడు జలాశయానికి బదిలీపై జిల్లాకు వచ్చారు. ఇపుడు తిరిగి కేసీ కాల్వ ఈఈగా బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఈఈ గా పనిచేస్తున్న మల్లికార్జునను వెలుగోడు జలాశయానికి బదిలీ చేశారు. ఈయన కడప మైనర్ ఇరిగేషన్‌లో ఈఈగా పని చేస్తూ.. డైవర్షన్‌పై కేసీ కాల్వకు వచ్చారు. ఇప్పుడు పుల్లారావును కూడా (మిగతా 2లో)

నిరుపేదలందరికీ ఎన్టీఆర్ గృహాలు

- నివాసాల మంజూరుకు ఇంటింటి గణన
- జిల్లాలో 2.45 లక్షల గృహాలపై సర్వే
- లబ్ధిదారుల ఎంపికకు నిబంధనలు



గడివేముల, న్యూస్‌టుడే: కూడు, గూడు, గుడ్డ ఇవీ సగటు జీవికి ఉండాల్సిన సౌకర్యాలు. ప్రతి పేదవాడికి పక్కాగృహం కట్టించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇల్లు లేని పేదలను అధికారులు ఇప్పటికే గుర్తించారు. వారిలో అర్హులను గుర్తించేందుకు మరోసారి సర్వే నిర్వహిస్తున్నారు. సర్వేలో లబ్ధిదారులను గుర్తించిన వెంటనే గ్రామసభ ద్వారా తీర్మానం చేయనున్నారు. దీంతో గ్రామంలోని ప్రతి పేదవాడికి (మిగతా 2లో)



విద్యా వెలుగులు: మహానందిలోని అటవీ పర్యావరణ విద్యా కేంద్రంలో నూతనంగా రూ.6.50 లక్షలతో నిర్మించిన విజువల్ ఎఫెక్ట్స్ గది, ప్రొజెక్టర్‌లను కడప, కర్నూలు జిల్లాల సీసీఎఫ్ గోపీనాథ్ బుధవారం ప్రారంభించారు. 6లో

పాత పట్టణం 'ఆదరించెన్'

- ☛ గెలుపులో 55 శాతం వాటా అక్కడే
- ☛ అభివృద్ధికి అందలం

నంద్యాల పట్టణం, నంద్యాల, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా ఘన విజయంలో పాత పట్టణం కీలక భాగస్వామ్యం వహించింది. పట్టణంలో రాజకీయ చైతన్యం అధికంగా ఉన్న 'పాత బస్తీ' ఓటరు ఎటువైపు మొగ్గు చూపితే ఆ పార్టీ అభ్యర్థి గెలుపు అంత సునాయాసమవుతుందని గత ఎన్నికలు నిరూపించాయి. ప్రస్తుతం అదే ఒరవడి కొనసాగింది. తెదేపాకు పట్టణంలో 20,236 ఓట్ల మెజార్టీ రాగా.. అందులో పాత పట్టణం నుంచే 14,145 ఓట్ల మెజార్టీ వచ్చింది. పాత బస్తీలో 14 పాఠశాలల్లోని 58 పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా కూడా వైకాపాకు మెజార్టీ రాలేదు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ స్పష్టమైన ఆధిక్యతను తెదేపా సాధించింది. వర్తకులు, రైతులు, శ్రామికులు, అల్పాదాయ వర్గాలు ఎక్కువగా ఉన్న పాత పట్టణంలో తెదేపా వ్యూహాత్మకంగా (మిగతా 2లో)



నగరపాలక ఎన్నికలపై ఆశలు

(మొదటిపేజీ తరువాయి) సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఎన్నికల ప్రకటన కోసం ఆశావహులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. కాకినాడ ఎన్నికల ప్రక్రియ యుద్ధప్రాతిపదికన చేపట్టటం, శరవేగంగా పనులు పూర్తవటంతో ఇక్కడ కూడా అదే స్థాయిలో కార్యక్రమాల నిర్వహణ చేపట్టవచ్చునని కార్యాలయ వర్గాలు భావిస్తున్నాయి. పది రోజుల్లో ప్రకటన వెలువడితే అక్టోబరు లోపు ఎన్నికలను పూర్తిచేయాలనే తలంపుతో ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. ఇదే విషయమై స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించినట్లు సమాచారం. తిరుపతి నగరపాలక సంస్థ, శ్రీకాకుళం జిల్లాలోని పురపాలక సంఘం, కర్నూలు నగరపాలక సంస్థకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశం లేకపోలేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. కందనవోలు నగరపాలక ఎన్నికలు ఆశావహుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి.

పాత పట్టణం 'ఆదరించెన్'

(మొదటిపేజీ తరువాయి) చేసిన అభివృద్ధే పార్టీని అందలం ఎక్కించింది. దశాబ్దాలుగా నానుతున్న రహదారుల విస్తరణతో అధికార పార్టీని ఇక్కడ ఓటర్లు పెద్దఎత్తున ఆదరించారు. రహదారుల విస్తరణ, ఆక్రమణల కూల్చివేతతో ఏర్పడిన అసంతృప్తి తమకు కలిసి వస్తుందని భావించిన వైకాపాకు మొండి చేయి చూపారు. నందమూరినగర్‌లోని ఎనిమిది పోలింగ్ కేంద్రాల్లో 456 ఓట్ల మెజార్టీ, ప్రభుత్వ బాలికల పాఠశాలలో నాలుగింటిలో 764, చిన్మయ పాఠశాల ఏడులో 1797, అరుంధతి నగర్‌లో ఆరింటిలో 1191, వివేకవర్ధిని, కన్యకా పరమేశ్వరిలో ఐదింటిలో 1379, ఎస్‌ఏఎం యూపీ పాఠశాలలో రెండింటిలో 611, రవీంద్ర పాఠశాలలో ఆరింటిలో 1143, శారదా విద్యానికేతన్‌లోని రెండింటిలో 588, ఎంబీ ఉర్దూ స్కూల్‌లోని ఐదింటిలో 1323, లీడర్స్ మోడల్ స్కూల్‌లో మూడింటిలో 855, గుడిపాటిగడ్డలో నాలుగింటిలో 740, సెయింట్ మేరీ పాఠీమాల్‌లో రెండింటిలో 435, టౌన్‌హాల్‌లో నాలుగు, పురపాలక ఉన్నత పాఠశాలలో ఎనిమిది పోలింగ్ కేంద్రాల్లో 966 ఓట్ల మెజార్టీ వచ్చింది. పాత పట్టణంలో ఎక్కడా కూడా వైకాపాకు మెజార్టీ రాలేదు.

ఫలించిన ప్రగతి మంత్రం

పాత పట్టణంలో గత 18 ఏళ్లుగా సైకిల్‌కు మెజార్టీ రాలేదు. ఈ విషయాన్ని గుర్తించిన తెదేపా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఒక్క పాత పట్టణానికే కాకుండా నియోజకవర్గానికే పెద్ద సమస్యగా మారిన శ్రీనివాసనగర్-గాంధీచౌక్ రహదారి విస్తరణను విజయవంతంగా పూర్తి చేసింది. ఇక్కడ నిర్వాసితుల్లో పాత పట్టణానికి చెందినవారే 95 శాతం మంది ఉన్నారు. దీంతో వారిలో అసంతృప్తి లేకుండా నష్టపరిహారం ప్రకటించడంతోపాటు కొంతమంది వల్ల లక్షలాది మంది జనం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని బాధితులకు నచ్చజెప్పడంలో విజయవంతమైంది. ఇదే సమయంలో మంత్రుల బృందం ఇక్కడ తరచూ పర్యటనలు చేయడం, వార్డుల ప్రకారం సమర్థులైన ఎమ్మెల్యేలను నియమించి ఓట్లు రాబట్టడంలో పక్కా ప్రణాళికతో వ్యవహరించి వైకాపాను కోలుకోకుండా చేసింది. ఇదే సమయంలో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉన్న మైనార్టీ వర్గాలతో పాటు మరో సామాజిక వర్గాన్ని పోలింగ్ సమయానికి పూర్తిగా దగ్గరకు తీసుకుంది. గతంలో వైకాపా అభ్యర్థి హయాంలో చోటుచేసుకున్న కొన్ని సంఘటనలను తెర పైకి తీసుకురావడంతోపాటు తెదేపా పాలనలో ఎటువంటి సంఘటనలు జరగలేదని ప్రచారంలో పదేపదే చెప్పడం ఫలితమిచ్చినట్లు రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. పాత పట్టణం అభివృద్ధి ఇప్పుడే మొదలైందని మరికొన్ని రోజుల్లో పూర్తిస్థాయి ఫలాలు అందుతాయనే భావన ఓటర్లలో కల్పించడంతో 14,145 ఓట్ల ఆధిక్యం సాధించింది. తెదేపా మెజార్టీ 27 వేల ఓట్లకు పైగా ఉండగా అందులో పాతబస్తీ నుంచి సాధించిన మెజార్టీనే 50 శాతానికి పైగా ఉండటం విశేషం.

పనులు పూర్తి చేయాలి.... మన్ననలు చూరగొనాలి

నంద్యాల గెలుపుకోసం సమష్టిగా పనిచేసిన అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఇక అభివృద్ధి పనులపై దృష్టి సారించాల్సి ఉంది. కేవలం ఎన్నికల కోసమే అభివృద్ధి చేపట్టారన్న విమర్శలను తిప్పికొట్టేందుకు పనులను సకాలంలో పూర్తిచేసి ప్రజల మన్ననలు పొందాలి. ఎన్నికలు పూర్తయ్యాయి గనుక ఇక అభివృద్ధిపై అంతగా శ్రద్ధ చూపరన్న కొందరి విమర్శలు సహేతుకం కాదనే విధంగా అభివృద్ధిని ఆదర్శంగా ప్రజలకు కానుకగా ఇవ్వాలి. నంద్యాలలో ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు పర్యాయాలు పర్యటించి రూ.1500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నెల రోజుల ముందు నుంచి ఆ పనులు సాగుతున్నాయి. ఎన్నికల వల్ల కొంత మందకొడిగా నడిచాయి. ఎన్నికలు పూర్తయినందు వల్ల వాటి పూర్తికి అధికార యంత్రాంగంతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు దృష్టి సారించాల్సి ఉంది.



నూతన రహదార్ల నిర్మాణం


◆ పట్టణంలో ఎస్పార్బీసీ కాలనీ, వైఎస్.నగర్, అయ్యలూరు మెట్ట ప్రాంతాల్లో 13 వేల గృహాలకు టిడ్కో ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి భూమిపూజ నిర్వహించారు. ఇంతవరకు 4,500 దరఖాస్తులు పేదలు ఇళ్ల కోసం చేసుకున్నారు. వచ్చిన దరఖాస్తులకు వెంటనే గృహ నిర్మాణాన్ని ప్రారంభిస్తే ప్రజల్లో విశ్వాసం లభిస్తుంది. ఇక పట్టణంలో అమృత్ పథకం మొదటి దశ కింద రూ.23 కోట్లతో, రెండో దశ కింద రూ.137 కోట్లతో తాగునీటి పథకాలను చేపట్టాల్సి ఉంది. ఈ పనులను ఈ ఏడాదే పూర్తిచేస్తే నంద్యాలకు శాశ్వతంగా నీటిఎద్దడి సమస్య తప్పుతుంది. మరోవైపు పట్టణంలో రహదారుల విస్తరణకు అవసరమైన కూల్చివేత పనులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. 405 మంది యజమానులు నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతవరకు 200 మందికి సంబంధించి న్యాయపరమైన ధ్రువపత్రాలను స్వీకరించి వారికి అవసరమైన మొత్తాన్ని రెవెన్యూ అధికారులకు పంపారు. సత్వరమే పరిశీలన పూర్తి చేసి నష్టపరిహారాన్ని చెల్లిస్తే గృహాలు, దుకాణాలు కోల్పోయిన వారికి ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు పట్టణంలో నూతన రహదారులు, ఉద్యానవనాలు, మురుగుకాలువల నిర్మాణం కోసం సమృద్ధిగా నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. చివరి నుంచి చివరి దాకా అనుసంధానం(ఎండ్ టూ ఎండ్) పథకం కింద రూ.25 కోట్లు, ఆర్థిక సంఘం నిధులు రూ.15 కోట్లు, ఎస్సీ ఉప ప్రణాళిక కింద రూ.38 కోట్లు, ఎస్టీ ఉప ప్రణాళిక కింద రూ.3 కోట్లు, పార్కులు, విభాజకాల నిర్మాణానికి రూ.4.50 కోట్లు మంజూరయ్యాయి. త్వరితగతిన ఈ పనులను పూర్తి చేయాల్సి ఉంది.

వివాదానికి తెర.. సొమ్ములతో ఎర..!

(మొదటిపేజీ తరువాయి) వెలుగోడు నుంచి కేసీకి డైవర్షన్‌పైనే బదిలీ చేశారు.

కేసీకి ఎందుకంత డిమాండ్

కేసీ కాల్వ ఈఈ పోస్టుకు భారీగా డిమాండ్ ఉంటుంది. జిల్లాలోని సుంకేసుల నుంచి కడప జిల్లా వరకు 305 కిమీ విస్తరించి.. 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుతోపాటు.. వేలాది మంది రైతులు, నిరంతరం సాగునీటి కోసం నేతలు, ప్రజాప్రతినిధులు ఈఈలతో సంప్రదిస్తుంటారు. అంతకు మించి.. రూ. 65 కోట్ల బడ్జెట్ విడుదల అవుతుంది. వీటిలో ఏడాదికి రూ. 2.50 కోట్ల నిధులు నిర్వహణ వ్యయం కోసం కాగా.. నీరు-చెట్టు కింద రూ. 60 కోట్ల వరకు ఈఏడాది నిధులు విడుదలయ్యాయి. ఇవీ గాక కేసీ కాల్వ పరిధిలోని నిప్పులవాగు, కాల్వ నిర్వహణ, వ్యయం కింద మరింత నిధులు విడుదలవుతాయి. అందుకే జలవనరులశాఖలో ఈ పోస్టుకు డిమాండ్ ఎక్కువ.



కేసీ కాల్వ

నిరుపేదలందరికీ ఎన్టీఆర్ గృహాలు

(మొదటిపేజీ తరువాయి) ఎన్టీఆర్ పక్కాగృహం పక్కాగా అందనుంది.

స్మార్ట్ పల్స్ సర్వే ద్వారా గుర్తింపు

జిల్లాలో నిర్వహించిన స్మార్ట్ పల్స్ సర్వే ద్వారా ఇల్లు లేనివారిని గుర్తించారు. పైకప్పు మట్టితో ఉన్న ఇల్లు ఉన్న వారిని కూడా ఇల్లు లేని వారిగా గుర్తించారు. జిల్లాలో సుమారు 2,45,103 మందికి పక్కాగృహాలు లేవని ప్రాథమికంగా నిర్ధారించారు. స్మార్ట్‌పల్స్ సర్వే ద్వారా డివిజన్ల వారిగా గుర్తించిన లబ్ధిదారుల వివరాలివీ...

డివిజన్	సర్వే చేసిన గ్రామాలు	గుర్తించిన లబ్ధిదారుల సంఖ్య
ఆదోని	354	1,08,301
కర్నూలు	235	62,505
నంద్యాల	292	74,297
మొత్తం	**881**	**2,45,103**

సర్వే వివరాల ఆధారంగా లబ్ధిదారుల గుర్తింపు

స్మార్ట్‌పల్స్ సర్వే ఆధారంగా ఎంపిక చేసిన వారిలో అర్హులను గుర్తించేందుకు మండలాల్లో ఈనెల 31వ తేదీ గురువారం నుంచి గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించాల్సి ఉంది. తహసీల్దారు, ఎంపీడీవో, ఈవోఆర్డీ, గృహనిర్మాణ అధికారుల ఆధ్వర్యంలో మూడు బృందాలు గ్రామాల్లో సర్వే నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. ఇల్లు లేని వారి జాబితా ఆధారంగా ప్రతి ఇంటికి వెళ్లి మరోసారి విచారించాల్సి ఉంది. సర్వేలో ఎంపిక చేసిన లబ్ధిదారులను వెంటనే గ్రామసభ ద్వారా తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు. స్మార్ట్‌పల్స్ సర్వేలో గుర్తించని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఇల్లు లేని వారందరికీ నివాసం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

పక్కాగృహాల మంజూరుకు నిబంధనలివీ..

ఎన్టీఆర్ పక్కాగృహాలు కేటాయించేందుకు ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. ఇందిరమ్మ గృహాల కేటాయింపులో అక్రమాలు చోటుచేసుకోవడంతో అలాంటివాటికి తావులేకుండా దృష్టి పెట్టారు.

◆ మూడు చక్రాలు, నాలుగు చక్రాల వాహనాలు కలిగి ఉండరాదు.

◆ వ్యవసాయానికి సంబంధించిన వాహనాలు కలిగి ఉండరాదు.

◆ కిసాన్ క్రెడిట్ కార్డు ఉన్నవారిలో రూ.50 వేలు అప్పు తీసుకున్నవారు అనర్హులు.

◆ ఇంట్లో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగం చేసి ఉన్నా అర్హత ఉండదు.

◆ వ్యవసాయేతర దుకాణం కలిగి ఉండి ప్రభుత్వం వద్ద రిజిష్టరు చేసుకున్నవారికి అర్హత ఉండదు.

◆ ఇంట్లో ఎవరైనా నెలకు రూ.10 వేలకు పైగా ఆదాయం కలిగి ఉన్నా అనర్హులు.

◆ ఆదాయ పన్ను, వృత్తిపన్ను చెల్లించేవారు అనర్హులు.

◆ రిఫ్రిజిరేటర్ కలిగి ఉండరాదు.

◆ 2.5 ఎకరాలు నీటిపారుదల భూమి ఉన్నవారు అనర్హులు.

◆ 5 ఎకరాల మెట్ట భూమి ఉన్నా రెండు, మూడు పంటలు సాగుచేసుకుంటే అనర్హులు.

◆ వ్యవసాయ బోరు, మోటారు ఉండి 7.5 ఎకరాల భూమి ఉన్నవారిని అనర్హులుగా గుర్తించారు.

ప్రతి ఇంటిని సర్వే చేస్తాం

- ఉమామహేశ్వరరావు, గృహ నిర్మాణ డీఈ

స్మార్ట్ పల్స్ సర్వే ద్వారా గుర్తించిన లబ్ధిదారుల జాబితా ఆధారంగా మరోసారి సర్వే నిర్వహిస్తాం. జాబితాలో పేర్లు లేనివారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి ఒక్కరికీ పక్కాగృహం ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆధార్ అనుసంధానం ద్వారా అనర్హులను గుర్తించి వాస్తవ లబ్ధిదారులను ఎంపిక చేస్తాం.

స్వయం ఉపాధికి.. బంగారు బాట

✤ 25 ఆదర్శ పాఠశాలల్లో వృత్తివిద్యా కోర్సులు ✤ ఒక్కో పాఠశాలకు 42 ల్యాప్‌ట్యాప్‌ల పంపిణీ

✤ ఈ ఏడాదిలో మరో ఎనిమిది ఎంపిక



కర్నూలు విద్య, న్యూస్‌టుడే: అటెండరు, సెక్యూరిటీ గార్డు, హోంగార్డు, కానిస్టేబుల్, అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా లాంటి అతి తక్కువ విద్యార్హత ఉన్న చిరు ఉద్యోగాలకు బీటెక్, ఎంటెక్ అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇంజినీరింగ్ కోర్సు చేసినా విద్యార్థుల్లో నైపుణ్యాలు కొరవడడం వల్లనే వారి అర్హతకు తగిన ఉద్యోగం లభించక ఇలాంటి చిరు ఉద్యోగాల కోసం పోటీ పడే పరిస్థితి నెలకొంది. వృత్తి, ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యం పెంపొందించుకోలేక వెనకబడిపోతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి లోపాలను సరిదిద్దుకునే క్రమంలో ప్రభుత్వం పాఠశాల స్థాయి నుంచే వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టింది.. పది, ఇంటర్ ముగిసేలోగా నాలుగేళ్ల పాటు ప్రత్యేక అంశంలో పూర్తిస్థాయి శిక్షణతో నైపుణ్యం సాధించడం ద్వారా స్వయం ఉపాధి పొందేలా ఈ కోర్సులను తీర్చిదిద్దింది. వివిధ అంశాల్లో ఉచిత శిక్షణ ఇచ్చి యువత జీవితాలకు బంగారు బాట వేస్తోంది విద్యాశాఖ. పాఠశాల విద్య ముగిసేలోగా స్వయం ఉపాధికి, ఉద్యోగాలకు అర్హులను చేసేలా సర్టిఫికెట్ కోర్సులకు శ్రీకారం చుట్టింది.

✦ జిల్లావ్యాప్తంగా 35 ఆదర్శ పాఠశాలలున్నాయి. వీటిలో ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన మండలాలను గుర్తించి స్థానికుల అభిరుచి మేరకు వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

✦ ఒక్కో పాఠశాలకు రెండు వృత్తి విద్యా కోర్సులు మంజూరు చేసింది. ఆసక్తి కలిగిన విద్యార్థులను ఎంపిక చేసి నిర్దేశించిన కోర్సులలో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. రూ. 20 వేలకు పైగా వేతనంతో సబ్జెక్టు నిపుణులను నియమించుకొని నాణ్యమైన శిక్షణ ఇప్పిస్తున్నారు.

✦ ఒక్కో పాఠశాలకు రూ. 50-60 వేలు పైగా విలువ చేసే ల్యాప్‌ట్యాప్‌లు 42 చొప్పున ప్రభుత్వం సరఫరా చేసింది.

ఆంగ్ల మాధ్యమం చేరువ..

గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్యతరగతికి చెందిన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమ విద్య చేరువ చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండలానికి ఒకటి చొప్పున ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసింది. 6 నుంచి ఇంటర్ వరకు పూర్తిగా ఆంగ్లమాధ్యమంలో బోధన సాగుతోంది. ఇందులోని విద్యార్థులు పది, ఇంటర్ ఫలితాల్లో మెరుగ్గానే ఫలితాలు సాధిస్తుండడంతో ఈ పాఠశాలలకు మంచి గుర్తింపు లభిస్తోంది. సమయం వృథా కాకుండా ఇంటర్ పూర్తయ్యేలోపు ఉపాధి కోర్సులపై శిక్షణ పొంది స్వతహాగా పరిశ్రమల ఏర్పాటు దిశగా విద్యార్థులను మళ్లిస్తుంది. ఉన్నత విద్యతోనే ఉపాధి లభిస్తుందన్న అపోహను తొలగించి స్వయం ఉపాధి పొందేలా చర్యలు తీసుకుంటుంది. యువత స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులకు సర్టిఫికేట్ కోర్సులు ఏర్పాటు చేసింది. మార్కెట్‌లో డిమాండ్‌ను బట్టి అధునాతన కోర్సులు ప్రవేశపెడుతోంది. ప్రారంభంలో కొన్ని కోర్సులే ఉన్నప్పటికీ రానురాను విద్యార్థుల ఆకాంక్ష స్థానిక అవసరాలు డిమాండ్‌ను బట్టి మరిన్ని అందుబాటులోకి తెచ్చింది.

సాంకేతిక బోధన

ఎంపిక చేసిన పాఠశాలలో ప్రతి ఆరునెలలకు ఒకసారి చొప్పున ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ఆర్ఎంఎస్ఏ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి మెరుగుపరుస్తోంది. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నిపుణులను నియమించుకొని విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తుంది. ట్రేడ్‌లో భాగంగానే నైపుణ్యాలకు సంబంధించిన అంశాల్లో శిక్షణ ఇవ్వడంతో పాటుగా స్పోకెన్ ఇంగ్లీషు, భావవ్యక్తీకరణ, ఇంటర్వ్యూలను ఎదుర్కొనే విధానం, ఉచ్ఛారణ, వ్యక్తిత్వ వికాసం అంశాలను నిపుణుల సమక్షంలో బోధన సాగుతుంది. విద్యా సంవత్సరంలోని పనిదినాల్లో యధావిధిగా తరగతులు కొనసాగించడం...నిర్దేశించిన సెలవు రోజుల్లో వృత్తివిద్యా కోర్సులకు శిక్షణ తరగతులు కొనసాగుతాయి. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ శిక్షణ ఇవ్వడంతో పాటుగా ప్రత్యక్షంగా, అందుబాటులో ఉన్నచోట ప్రొజెక్టర్ మీద తరగతులు బోధించడం వంటివి శిక్షణలో ఉంటాయి.



లెవెల్-I పరీక్ష రాస్తున్న విద్యార్థులు

కోర్సుల ప్రత్యేకతలు

- ☛ ప్రారంభం - 2016-17 విద్యాసంవత్సరం నుంచి
- ☛ కాలపరిమితి - నాలుగు స్థాయిల్లో కొనసాగుతుంది
- ☛ నెలలో - రెండుసార్లు గెస్టు ఫ్యాకల్టీతో బోధన
- ☛ క్షేత్రస్థాయిలో - ఏడాదిలో రెండుసార్లు పరిశ్రమలను సందర్శనకు తీసుకువెళ్లి ప్రత్యక్ష పరిశీలన ద్వారా అవగాహన కల్పిస్తారు.
- ☛ మొత్తం తరగతులు - 200 పీరియడ్లలో పూర్తి చేయాలి.
- ☛ ఉత్తీర్ణత మార్కులు - మొత్తం 100 (అందులో థియరి - 30, ప్రాక్టికల్ - 30, పోర్ట్‌పోలియో - 10, పరిశీలన- 10, వివా- 10, ప్రాజెక్టు- 10)

నాలుగు స్థాయిలో శిక్షణ

☛ మొదటి స్థాయి- 9వతరగతి.
రెండో స్థాయి - పదోతరగతి
మూడో స్థాయి - ఇంటర్ ప్రథమ సంవత్సరం.
నాలుగో స్థాయి - ద్వితీయ సంవత్సరంలో పూర్తవుతుంది.

☛ చివరల్లో పరీక్షలు నిర్వహిస్తారు. ఉత్తీర్ణత, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తారు. వీటి ఆధారంగా సొంతంగా పరిశ్రమ లేదా వ్యాపారం ప్రారంభించుకొని తాను ఉపాధి పొందుతూ ఇతరులకు కల్పించవచ్చు. అందుకు ప్రభుత్వం బ్యాంకుల్లో రుణాలు ఇస్తుంది.

☛ ఈ ఏడాదికి మరో ఎనిమిది పాఠశాలలో కోర్సుల ప్రారంభానికి అనుమతులు లభించాయి. ఇందులో సాంకేతిక కారణాల దృష్ట్యా కొన్ని పాఠశాలలో శిక్షణ తరగతులు ప్రారంభించలేదు.

వృత్తి విద్య కోర్సులు	శిక్షణ పొందుతున్న విద్యార్థుల సంఖ్య
బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్	84
మీడియా ఎంటర్‌టైన్‌మెంట్	754
అప్పరల్ అండ్ మెడ్ ఆఫ్	132
బ్యూటీ అండ్ విల్‌నెస్	109
అగ్రికల్చర్	179
హెల్త్‌కేర్	79
ఫిజికల్ ఎడ్యుకేషన్	28
రిటైల్	151
ఐటీ అండ్ ఐటీఈఎస్	59
హాస్పిటాలిటీ	31

25 పాఠశాలల ఎంపిక...

వృత్తివిద్యా కోర్సుల నిర్వహణకు జిల్లాలో 25 పాఠశాలలను ఎంపిక చేశారు.

మంత్రాలయం	- బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్.
కృష్ణగిరి పాఠశాల	- మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ అప్పరల్ అండ్ మెడ్ ఆఫ్
కోసిగి	- మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, బ్యూటీ అండ్ విల్‌నెస్
నందవరం	- మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, అగ్రికల్చర్.
జూలేకల్లు	- మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, బ్యూటి అండ్ విల్‌నెస్
రవ్వలకొండ	- హెల్త్‌కేర్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్.
మద్దికెర	- మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, అగ్రికల్చర్,
జూపాడుబంగ్లా	- మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, బ్యూటి అండ్ విల్‌నెస్,
ఆలూరు	- హెల్త్‌కేర్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్
మిడ్తూరు	- మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, ఫిజికల్ ఎడ్యుకేషన్
పెద్దపాడు	- మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, అప్పరల్ అండ్ మెడ్ ఆఫ్
కోడుమూరు, కడివెళ్ల	- మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, అప్పరల్ అండ్ మెడ్‌ఆఫ్
పాణ్యం	- బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్
ఎం. తిమ్మాపురం	- మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, అగ్రికల్చర్
ఆవుకు	- బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్
డోన్	- రిటైల్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్
రుద్రవరం	- మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, అగ్రికల్చర్
ఉయ్యాలవాడ	- మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, అగ్రికల్చర్
బండిఆత్మకూరు	- మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, బ్యూటీ అండ్ విల్‌నెస్
వెలుగోడు	- మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, అప్పరల్ అండ్ మెడ్‌ఆఫ్
శిరువెళ్ల	- రిటైల్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్.
పాములపాడు	- బ్యూటీ అండ్ విల్‌నెస్, ఐటీ అండ్ ఐటీఈఎస్.
ఓర్వకల్లు	- రిటైల్
గడివేముల మండలం	- హాస్పటాలిటీ, ఐటీ అండ్ ఐటీఈఎస్ కోర్సులు

నిపుణుల సమక్షంలో బోధన



– ఎన్.పద్మావతి, కడివెళ్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్

విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు నిపుణుల సేవలను వినియోగిస్తున్నాం. కోర్సులకు సంబంధించి ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజేసింది. సాంకేతికంగా విద్యార్థులు ప్రాక్టికల్స్ చేసుకునేందుకు పాఠశాలకు 42 ల్యాప్‌ట్యాప్‌లు, బ్యాగ్‌లు సరఫరా చేసింది. విద్యార్థులు ఆసక్తిగా తరగతులకు హాజరవుతున్నారు. నిపుణులు సాంకేతికతతో పాటుగా నైపుణ్యానికి పెద్దపీట వేస్తున్నారు.

విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు.



– నాగశీను, అప్పెరల్ అండ్ మెడ్ ఆఫ్ కోర్సు నిపుణులు

గతేడాది కోర్సు లెవెల్-1 పూర్తయింది. ఈ విద్యా సంవత్సరంలో పదోతరగతి విద్యార్థులకు లెవెల్-2 ప్రారంభమైంది. ముందస్తుగానే పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు చేరడంతో బోధన సులువయ్యింది. ఇప్పటికే విద్యార్థులు కోర్సుపై అవగాహన పెంచుకున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు అయినప్పటికి సాంకేతికపరమైన అంశాలు వేగంగా అవగాహన పెంచుకుంటున్నారు. కోర్సు పూర్తయితేనే సంబంధిత ఉపాధి వైపు వెళ్లేందుకు ఆస్కారం ఉంటుంది. ఆదిశలోనే బోధన జరుగుతుంది.

బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బత్తుల నియామకం

కర్నూలు పాతనగరం, పత్తికొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బత్తుల లక్ష్మీకాంతయ్యను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి. ఉదయ్ కిరణ్ పేర్కొన్నారు. బుధవారం లక్ష్మీకాంతయ్యకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. చక్రవర్తి, లీలాకృష్ణ పాల్గొన్నారు. బీసీ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామకమైన ఆస్పరి శ్రీనివాసులును బుధవారం పత్తికొండలో స్థానిక బీసీ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఓబయ్య, ఆనందాచారి, దండి మల్లికార్జున, సీసీ రంగస్వామి, రామాంజనేయులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందుకుంటున్న బత్తుల లక్ష్మీకాంతయ్య

కేంద్రీకృత వంటశాలను అడ్డుకుంటాం

కర్నూలు బీక్యాంపు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మధ్యాహ్న భోజనం పథకంలో కేంద్రీకృత వంటశాలలను ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి మాట్లాడుతూ కేంద్రీకృత వంటశాల అమలుతో రాష్ట్రంలో 80 వేల మంది కార్మికులు రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రీకృత వంటశాలల నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మున్నెప్ప, రఘురామ్మూర్తి, రమేష్‌బాబు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి

3న ఎంపిక పోటీలు

కర్నూలు క్రీడలు: సెప్టెంబరు 3న మాంటిస్సోరి పాఠశాల మైదానంలో జిల్లాస్థాయి తైక్వాండో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం కార్యదర్శి జి. శోభన్‌బాబు తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామన్నారు. వివరాలకు 9440310132లో సంప్రదించాలన్నారు.

శ్రీశైలం

కూరగాయల ధరలు (బుధవారం, కిలో రూ.లలో)

ఆత్మకూరు పట్టణం: టమోటా 20, పచ్చిమిర్చి 20, వంకాయ 20, బెండకాయ 20, ఉల్లి గడ్డ 20, క్యారెట్ 30, బీట్‌రూట్ 30, చౌళెకాయ 20, కాలిఫ్లవర్ 20, బీన్స్ 60, బీరకాయ 20, కాకరకాయ 20, నిమ్మకాయలు వంద 160, అల్లం 60, చిక్కుడు 30, ముల్లంగి 30, దొండకాయ 30, బంగాళదుంప 20

నిత్యావసర వస్తువుల ధరలు (కిలో రూ.లలో)

ఆత్మకూరు పట్టణం: సోనామసూరి బియ్యం 50, జొన్నలు 25, పామాయిల్ 64, వేరుశనగ నూనె 110, చక్కెర, 52, కందిబేడలు 58, తాండూరు బేడలు 70, శనగబేడలు 90, ఉప్మారవ్వ 40, బాంబేరవ్వ 38, మైదాపిండి 32, గోధుమపిండి 28, పప్పులు 90, వేరుశనగ విత్తనాలు 100, బెల్లం 54, కొబ్బెర 160, ధనియాలు 140, చింతపండు 160, వెల్లుల్లి 80, మినప బేడలు 100.

తెరపై ఈనాడు

లక్ష్మీరంగా: వివేకం, **రంగమహల్:** జయ జానకి నాయక, **షిర్డీసాయి:** ఫిదా

మాంసం ధరలు (కిలో రూ.లలో)

కోడిమాంసం 160, తోలుతీసిన కోడి మాంసం 180, పొట్టేలు మాంసం 440, చేపలు 110, కోడిగుడ్లు వంద రూ. 400

నియోజకవర్గ ఎంపీడీవోల నంబర్లు

ఆత్మకూరు	: 97042 34583
వెలుగోడు	: 97042 34586
బండి ఆత్మకూరు	: 91009 71476
మహానంది	: 97042 34587

వసతి.. అధోగతి

- పాములు, పందుల సంచారంతో అవస్థలు
- కళాశాల వసతి గృహాల్లో మౌలిక వసతుల లేమి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: వివిధ ప్రాంతాల నుంచి విద్యార్జన నిమిత్తం వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. భవనం పనికిరాదు.. అని తేల్చినా అందులోనే ఓ వసతిగృహం నిర్వహిస్తున్నారంటే.. పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. మంచినీరు. మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు లేని ఆ భవనాల్లో రక్షణా లోపిస్తోంది. ఇటీవల కాలంలో ఓ పాము గదిలోకి ప్రవేశించడంతో విద్యార్థులు ఆందోళన చెందారు. మరో వసతిగృహంలో మంచినీటి వసతి లేకపోవడంతో దూరప్రాంతాలకు వెళ్లి తెచ్చుకొంటున్న పరిస్థితి ఉంది. చదువుకోవాలన్న తపనతో ఇక్కడకు వచ్చామని, కాని ఇక్కడి పరిస్థితులు ఆందోళనకరంగా మారాయని విద్యార్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా వసతి గృహాలను వేరొకచోటకు మార్పు చేస్తే బాగుంటుందని వారంటున్న నేపథ్యంలో అక్కడి పరిస్థితులను వివరిస్తూ కథనం.


పాడుబడిన మరుగుదొడ్లే దిక్కు

కళాశాలకు దూరంగా బాలికల వసతి గృహం


బాలికల వసతి గృహం

వసతి గృహం విద్యా సంస్థలకు సమీపంలో ఉంటే విద్యార్థినులకు సౌకర్యవంతంగా, రక్షణగా ఉంటుంది. అయితే ఇంటర్మీడియట్ బాలికల వసతి గృహం విద్యా సంస్థలకు దూరంగా ఉంది. ప్రభుత్వ కళాశాల పాత బస్టాండు సమీపాన ఉంది. బాలికల వసతి గృహం పెద్ద బజారులో ఉంది. వీటి మధ్య వ్యత్యాసం సుమారు మూడు కిలోమీటర్లు ఉంటుంది. ఇంత దూరం ఉండడంతో విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారు. విద్యా సంస్థలు దూరంగా ఉండటం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను వసతి గృహంలో వదిలి వెళ్లటానికి సంశయిస్తున్నారు. పైగా ఇక్కడ నీటి సౌకర్యం లేదు. పురపాలక కుళాయి నీళ్లే దిక్కు. రెండు లేదా మూడు రోజుల కొక పర్యాయం నీళ్లు వదులుతున్నారు. వేసవి కాలంలో నీటి సమస్య మరింత ఇబ్బంది పడుతున్నారు. కుళాయిలకు నీళ్లు రాకపోతే వసతి గృహం ఎదురుగా ఉన్న చేతిపంపును ఆశ్రయించాల్సి వస్తుంది. విద్యార్థినులకు సౌకర్యవంతంగా ఉండేందుకు ఉన్నతాధికారులు ఈ వసతి గృహాన్ని విద్యా సంస్థల సమీపంలో మార్చటానికి ప్రయత్నిస్తే నియోజకవర్గ ప్రజాప్రతినిధి అడ్డుకున్నాడని ఆరోపణలు వెలువడుతున్నాయి. ఇక్కడి ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తామని విద్యార్థినుల తల్లిదండ్రులు చెబుతున్నారు.

సమస్యలతో సతమతం
-మోహన్‌రాజు, విద్యార్థి



ఎస్సీ కళాశాల వసతి గృహంలో సమస్యలు అధికంగా ఉన్నాయి. ఉన్నతాధికారులు, వసతి గృహ సంరక్షకులకు వివరించినా పట్టించుకోవటం లేదు. నీటి వసతి లేదు. నీళ్ల కోసం సమీప కాలనీలోని చేతిపంపు వద్దకు వెళ్తే స్థానికులు రానివ్వటం లేదు. రాత్రి వేళల్లో పాములు, పగలు పందులు ప్రవేశిస్తున్నాయి. వసతిగృహానికి ప్రవేశ ద్వారం లేదు. రాత్రయితే భయం భయంగా గడుపుతున్నాం. చదువుపై దృష్టి సారించలేకున్నాం.


వసతిగృహంలో పందుల సంచారం


అపరిశుభ్రంగా ఉన్న వసతి గృహం

శిథిల భవనంలో..

దుద్యాల రస్తాలో ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఎస్సీ కళాశాల వసతి గృహాన్ని కొనసాగిస్తున్నారు. అయిదేళ్ల క్రితం ఇందులో ఎస్సీ బాలుర వసతి గృహం నిర్వహించేవారు. ఆ భవనాలు శిథిలావస్థకు చేరుకోవటంతో వసతిగృహాన్ని సమీకృత వసతి గృహంలోకి తరలించారు. ఎస్సీ కళాశాల వసతి గృహాన్ని అద్దె భవనంలో కొనసాగించేవారు. అద్దె భవనాలు లభించకపోవటంతో శిథిల భవనంలోనే కళాశాల వసతి గృహాన్ని కొనసాగిస్తున్నారు. ఇక్కడ అసౌకర్యాలు అధికంగా ఉన్నాయి. ప్రవేశ ద్వారంలో గేటు లేదు. దీంతో పందులు, పశువులు ప్రవేశించి అపరిశుభ్రం చేస్తున్నాయి. విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేవు. రెండు మరుగుదొడ్లకు తలుపులు లేవు. బహిరంగ ప్రదేశాల్లో బహిర్భూమికి వెళ్తున్నారు. నీటి వసతి లేదు. పక్కనే ఉన్న కాలనీకి నీళ్ల కోసం వెళ్తే స్థానికులు రానివ్వటం లేదు. వసతి గృహం చుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్ల కంపలు ఉండటంతో పాములు సంచరిస్తున్నాయి. వారం రోజుల క్రితం విద్యార్థుల గదిలోకి పాము ప్రవేశించటంతో వారు భయభ్రాంతులకు గురయ్యారు.

నూతన భవనానికి ప్రతిపాదనలు
-శ్రీరామచంద్రుడు, ఏఎస్‌డబ్ల్యూవో



నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. శిథిల భవన సముదాయం కావటంతో అభివృద్ధి చేయటం సాధ్యం కాదు. వసతి గృహ సమస్యలను ఉన్నతాధికారులకు వివరించాం. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే నిర్మాణం చేపడతామని అధికారులు చెబుతున్నారు. వసతిగృహ సంరక్షకుడితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తాం.

తప్పనిసరి పరిస్థితుల్లో ఉంటున్నాం
-చంద్రబాబు, విద్యార్థి



కళాశాల వసతి గృహంలో కొత్తపల్లి, పాములపాడు, ఆత్మకూరు మండలాలకు చెందిన గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నారు. మా ప్రాంతాల్లో ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యా సంస్థలు లేవు. చదువు కోసం వసతి గృహంలోకి వచ్చాం. ఇక్కడి పరిస్థితులు చదువుపై ప్రభావం చూపుతున్నాయి. సమస్యలతో సతమతమవుతున్నాం. మౌలిక వసతులు లేవు. సౌకర్యవంతమైన భవనంలోకి మార్చితే బాగుంటుంది.


పాత పింఛను విధానం పునరుద్ధరించాలి

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులందరికి ప్రభుత్వం పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జహీర్, డివిజన్ నాయకులు రామకృష్ణాచారి, ఇబ్రహీం, వేణులు అన్నారు. పాత పింఛను సాధన కోసం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నుంచి బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పింఛను సాధన దిశగా లక్ష గొంతుకల నినాదపు హోరును ప్రభుత్వానికి వినిపించేందుకు సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలన్నారు. పాత పింఛను విధానంతో ఉద్యోగుల కుటుంబాలకు భద్రత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, రాజశేఖర్, గోపాల్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.


బైక్‌ర్యాలీలో పాల్గొన్న ఉద్యోగులు

హామీలు నెరవేర్చాలి

వెలుగోడు: ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీపీఎం నాయకులు ఏసురత్నం, యాదాటి నాగేంద్రుడు డిమాండు చేశారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదురుగా కార్యకర్తలతో కలసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయంలో తులసీనాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. పంటల ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవటంలేదన్నారు. స్వామినాథన్ కమిటీ సూచనలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వచ్చాక చౌక దుకాణాల్లో నిరుపేదలకు ఇచ్చే నిత్యవసర వస్తువులు అందని ద్రాక్షగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో రామదాసు, రామిరెడ్డి, తిరుపతి, మౌలాలి, చెన్నయ్యలు పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

నేడ ఆత్మకూరులో మహాసభ


మాట్లాడుతున్న బుడ్డా శేషారెడ్డి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమం కోసం వైకాపా అధినేత ప్రకటించిన నవరత్నాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టిన మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ బాధ్యులు బుడ్డా శేషారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, అనుచరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ఆత్మకూరులోని మార్కెట్ యార్డులో నవరత్నాల మహాసభను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమయ్యారని ఆరోపించారు. ప్రజలు తెదేపా పాలనతో విసిగిపోయారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెబుతారన్నారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోకారి, నాగేశ్వరరెడ్డి, కలిముల్లా, కృష్ణారెడ్డి, శ్రీధర్‌గుప్త, ఎల్లప్ప, ఖుద్దూస్, శంకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఆటో మొబైల్ రంగానికి కిరోసిన్ సరఫరా చేయాలి

నంద్యాల, న్యూస్‌టుడే : చౌక దుకాణాలకు కిరోసిన్ సరఫరాను నిలిపివేసిన ప్రభుత్వం ఆటో మొబైల్ రంగానికి రాయితీ ధరకే కిరోసిన్‌ను సరఫరా చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఊకట్ల వాసు కోరారు. నంద్యాలలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం చౌక దుకాణాలకు కిరోసిన్ నిలిపివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నంద్యాలలో ఉన్న ఆటో మొబైల్ పరిశ్రమకు కిరోసిన్ అవసరం ఎంతో ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విన్నవించారు.

శ్రీశైలం

ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఏర్పాటు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు మండల ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఆ సంఘం జాతీయ నాయకులు చిలుక రాబిన్‌సన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. మండల అధ్యక్షులుగా జుటికె రాజశేఖర్, అధికార ప్రతినిధిగా నాగయ్య, ప్రధాన కార్యదర్శిగా బుజ్జి, ఉపాధ్యక్షులుగా పుల్లయ్య, కార్యదర్శులుగా పుల్లం రాజు, భాస్కర్, రంగస్వామి, కోశాధికారిగా రమేష్ నియమితులయ్యారు.


స్పందించారు.. పరిష్కరించారు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో నెల కొన్ని సమస్యలపై ప్రజలు స్పందించి తమ సమస్యలను ఈనాడు వాట్సప్‌కు సంధిస్తున్నారు. ప్రజలు సంధించిన సమస్యలకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పరిష్కారం చూపుతున్నారు. నిధులతో సంబంధం లేకుండా కార్మికులతో పూర్తయ్యే సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారు. వీధి దీపాల మరమ్మతులు, మురుగు కాల్వల్లో పూడిక తీత, చెత్తాచెదారం, వ్యర్థాల తొలగింపు, వాల్వ్‌లు, పైపులైను లీకేజీలు, చేతిపంపుల మరమ్మతులు సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారు.

వాట్సప్‌తో
సమస్యలకు పెడదాం చెక్


వర్షం నీరు తొలగింపు





ఈ చిత్రంలో రహదారిపై వర్షం నీరు నిలిచిన ప్రదేశం రఘునాథ్ థియేటరు కేంద్రంలో ఉంది. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు, ప్రజలు నడుస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా అధికంగా నీళ్లు నిలిచి ఉంటున్నాయి. ఈ సమస్యను జులై నెల 31వ తేదీన ఈనాడులో ప్రచురించాము. సమస్యలపై స్పందించిన అధికారులు నాలుగు రోజుల తర్వాత కాలువ తవ్వి పరిష్కరించారు. వారం రోజుల క్రితం పొక్లయిన్ సహాయంతో మట్టిని సరిచేశారు.

గుంత పూడ్చారు





ఈ చిత్రంలో అగుపిస్తున్న గుంత కర్నూలు- గుంటూరు ప్రధాన రహదారి నుంచి జిన్ను పుల్లయ్య వీధికి వెళ్లే మార్గంలో ఉంది. వాల్వ్ మరమ్మతుల కోసం గుంత తవ్వి అలాగే వదిలేశారు. ఈ గుంతలో చిన్న పిల్లలు, ద్విచక్ర వాహనదారులు పడుతున్నారు. ఈ సమస్య తీవ్రతను జులై 31న వాట్సప్‌లో ప్రచురించాము. వారం రోజుల తర్వాత పురపాలక అధికారులు సిబ్బందికి సూచించి వాల్వ్ మరమ్మతులు పూర్తి చేసి గుంతను పూడ్చి వేయించారు.

నీరు పారుతోంది






ఈ చిత్రంలో అగుపిస్తున్న మురుగు కాలువ పోస్టాఫీసు వద్ద చిట్యాలవీధికి వెళ్లే మార్గంలో ఉంది. కాలువలో పూడిక, వ్యర్థాలు నిలిచి ఉన్నాయి. కాలువ పూడుకుపోవటం వల్ల మురుగు నీళ్లు రహదారిపై ప్రవహిస్తున్నాయి. స్థానికులు నడిచి వెళ్లటానికి ఇబ్బందిగా ఉండేది. ప్రజల ఇబ్బందిని జులై 31వ తేదీన సమస్యను ప్రచురించాము. ఇందుకు స్పందించిన పారిశుద్ధ్య సిబ్బంది కాలువలోని పూడిక తొలగించి మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

రహదారిలో వెలుగులు





పట్టణంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయం వెనకవైపున ఉన్న వీధి దీపం వెలగలేదు. మరమ్మతులకు గురై వారం రోజులు దాటినా పట్టించుకోలేదు. దీంతో రహదారిలో చీకట్లు అలముకున్నాయి. పరిసరాల్లో పిచ్చి మొక్కలు పెరిగాయి. చిన్న పిల్లలు, మహిళలు దారిలో వెళ్లటానికి భయపడేవారు. ఈ సమస్యను ఈ నెల 7వ తేదీన వాట్సప్‌లో ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. స్పందించిన అధికారులు వీధి దీపానికి మరమ్మతులు చేసి వెలుగులు నింపారు.

మైనార్టీ విద్యార్థులు చదువులో రాణించాలి

కురుకుంద (ఆత్మకూరు గ్రామీణ) న్యూస్‌టుడే: మైనార్టీ విద్యార్థులు చదువులో రాణించాలని మండల విద్యాధికారి జానకిరామ్ అన్నారు. మండల పరిధిలోని కురుకుంద గ్రామంలో బుధవారం హైదరాబాద్ ఉర్దూ అకాడమీ ఇచ్చిన రూ.50 వేలు, పాఠశాల అభివృద్ధి నిధులతో కొనుగోలు చేసిన బల్లలు, డెస్కులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. ఉర్దూ అకాడమీ, మైనార్టీ కార్పొరేషన్‌లు మైనార్టీల సంక్షేమానికి కృషిచేస్తున్నాయన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయిని నసీరున్నిసాను సన్మానించారు. బాధ్యతగా విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు సమాజంలో గౌరవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ సత్తార్, మైనార్టీ నాయకులు సుభాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నసీరున్నిసాను సన్మానిస్తున్న ఎంఈవో తదితరులు

ప్రజాసమస్యలు పరిష్కరించాలి

బండి ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం, వివిధ సంఘాల నేతలు ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట వారంతా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. రేషన్ కార్డులు లేక పేదలు అల్లాడుతున్నారన్నారు. అర్హులైన వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు అందడంలేదన్నారు. నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడంలేదని అన్నారు. ధర్నా అనంతరం సమస్యల పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉప తహసీల్దారు ఆల్ఫ్రేడ్‌కు వినతిపత్రం అందజేశారు.

అంధకారంలో నారాయణాపురం ఎస్సీ కాలనీ

బండి ఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని నారాయణాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలకు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అక్కడివారు బిల్లులు కట్టకపోవడం దీనికి కారణం. అయితే.. విద్యుత్తు సరఫరా నిలిపివేయడంతో రాత్రి సమయంలో దోమల బెడద కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు అవస్థలు పడుతున్నారని, రాత్రంతా జాగరణ చేయాల్సి వస్తోందని అక్కడి మహిళలు వాపోయారు. బిల్లులు కడతామని, ముందుగా విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. ఈ విషయమై ఆ శాఖ ఏఈ జ్ఞానసూర్యుడు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సరఫరా నిలిపివేశామని తెలిపారు.



నిమజ్జనానికి తరలివెళ్తున్న లంబోదరుడు



ఆలయం ముందు చిందులు వేస్తున్న చిన్నారులు

గంగమ్మ చెంతకు గణనాథులు

శ్రీశైలం, ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో గణపతి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక కాలనీల్లో నెలకొల్పిన గణపతి విగ్రహాలను బుధవారం నిమజ్జనానికి తరలించారు. కాలనీల్లోని దాదాపు 30 విగ్రహాలకు పురవీధుల్లో శోభాయమానంగా ఊరేగింపు నిర్వహించారు. ఉత్సవ కమిటీల నిర్వాహకులు, యువకులు కేరింతలతో, డప్పు సందడితో నృత్యాలు చేసి సందడి చేశారు. రంగులు చల్లుకొని గణనాథుడిని స్మరించుకున్నారు. ఊరేగింపు ఆద్యంతం ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా సాగింది. క్షేత్రపరిధిలో ఏర్పాటు చేసిన వినాయకుల వద్ద పూజలు అందుకున్న లడ్డులను వేలం వేయగా వర్క్‌షాపు వద్ద రూ.61 వేలకు పి.మల్లికార్జున, ఆలయం ముందు లడ్డును రూ.60 వేలకు టీ-స్టాల్ గిరి, శ్రీగిరికాలనిలో లడ్డును రూ.8 వేలకు గోపిరెడ్డి దక్కించుకున్నారు. ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎస్సైలు వరప్రసాద్, ఓబులేసు తమ పోలీసు సిబ్బందితో కలిసి బందోబస్తు చర్యలు చేపట్టారు.



శ్రీశైలం: లడ్డూను దక్కించుకున్న మల్లికార్జున కుటుంబీకులు



యువకుల కోలాహలం

ద్విచక్ర వాహనం దగ్ధం

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఖల్లావీధికి చెందిన మీర్ మహబూబ్ బాషాకి చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనం విద్యుదాఘాతానికి గురై కాలిబూడిదయింది. మంగళవారం రాత్రి ఇంటి ఆవరణలో ఆయన తన వాహనాన్ని ఉంచి నిద్రించారు. రాత్రి 12 గంటల వరకు మేల్కొనే ఉన్నామని, ఆ తర్వాత ఈ సంఘటన జరిగిందన్నారు. తెల్లవారి ఈ సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాలిపోయిన ద్విచక్ర వాహనం విలువ రూ.1.49 లక్షలుగా బాధితుడు తెలిపారు.

ఆర్యవైశ్యులు ఆర్థికంగా ఎదగాలి

వెలుగోడు, న్యూస్‌టుడే: ఆర్యవైశ్యులు ఆర్థికంగా ఎదగాలని వాసవీక్లబ్ నేతలు నాగరాజు అన్నారు. బుధవారం స్థానిక వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద వైశ్యులు ముగ్గురికి రూ.20 వేల చొప్పున వడ్డీ లేని రుణాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మొత్తంతో వ్యాపారాన్ని సక్రమంగా నిర్వహించుకొంటూ నెలకు రూ.2 వేల చొప్పున వాయిదాగా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ నేతలు వెంకటరమణ, నాగేశ్వరరావు, వి.వి.సత్యనారాయణలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

కొత్తపల్లి (ఆత్మకూరు గ్రామీణ) న్యూస్‌టుడే: పోలీసులు ప్రజలకు దగ్గరై మెరుగైన సేవలందించాలని సీఐ కృష్ణయ్య అన్నారు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. రహదారి భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలో చేపట్టిన కార్యక్రమాలు పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలంలో గొలుసు దుకాణాలు, పేకాట, ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివశంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అడవులు పెంచడమే అటవీశాఖ లక్ష్యం

మహానంది, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 23 శాతంగా ఉన్న అడవులను 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా అటవీశాఖ పనిచేస్తుందని కడప- కర్నూలు జిల్లాల సీసీఎఫ్ గోపీనాథ్ పేర్కొన్నారు. మహానందిలోని అటవీ పర్యావరణ విద్యాకేంద్రంలో నూతనంగా రూ. 6. 50 లక్షలతో నిర్మించిన విజువల్ ఎఫెక్ట్స్ గది, ప్రొజెక్టర్లను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గదితో పాటు పర్యావరణ విద్యాకేంద్రంలో ఆధునికతను సంతరించుకునేలాగా పనులు చేపట్టామన్నారు. వీటిని చూడటానికి పెద్దలకు రూ. 10, పిల్లలకు రూ. 5 టికెట్ ఏర్పాటు చేశామన్నారు. జంతువులు, పక్షుల అరుపులను సహజంగా వినేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. గ్రంథాలయాన్ని సైతం ఇక్కడ ప్రారంభించామన్నారు. నవంబర్ నాటికి రెండు జిల్లాల్లో 50 లక్షల మొక్కలను పెంచి పంపిణీ చేయడమే లక్ష్యంగా ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డీఎఫ్‌వో శివప్రసాద్, లాగింగ్ డీఎఫ్‌వో అశోక్, ఎఫ్ఆర్వో అబ్దుల్‌ఖాదర్, డీఆర్వో వేణు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ప్రొజెక్టర్ గదిని ప్రారంభిస్తున్న సీసీఎఫ్ గోపీనాథ్



CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

మోను క్యాండిల్స్ నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు. ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారు చేసి రోజుకు 400-800 వరకు సంపాదించే అవకాశం అచ్చు, మైనం సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. ✆ 90595 81265.

GST సువిధ కేంద్రాలు: భారత ప్రభుత్వంచే నిర్వహించబడుచున్న GST సువిధ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు బిజినెస్ ప్రొవైడర్లు కావలెను. @ 96662 91198, 96662 91168.

EDUCATION

ఆది I.T.I పెద్దపాడు, కర్నూలు. 2017-18 సం॥గాను ఎలక్ట్రీషియన్, డీజిల్ మెకానిక్, సివిల్ ట్రేడ్‌ల యందు అడ్మిషన్ కొరకై సంప్ర: 99482 68565, 95734 84244.

DISTANCE EDUCATION

University Admissions For BA Bcom Bsc MA Mcom Msc MBA MCA Maw Blisc Mlisc Ct: 9603937005.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

MARRIAGE SERVICES

యజ్ఞోపవీతం పత్రిక వారి బ్రాహ్మణ వధూవరుల తాజా జాబిత అన్ని వయస్సుల వారికి అన్ని శాఖల వారికి తెలుగులో కలదు. సంప్ర॥ సెల్:9966250595.

REAL ESTATE

కర్నూలుకి సమీపంలో 30X40 వాయిదాల పద్ధతిలో ఓపన్ ప్లాట్స్ కలవు. గుత్తి పెట్రోల్ బంకు నుండి 3KMలో 33X40 2BHK ఇల్లు కలవు. క్రిష్ణమూర్తి: 95330 49765.

HOUSE FOR SALE

రోహిణి ఇన్‌ఫ్రావారి "కల్పవృక్షం" లక్ష్మీపురం బస్టాపు దగ్గర N.H-44 ఆనుకొని ఇండిపెండింట్ హౌసెస్, 23.99 లక్షలు మాత్రమే. కేవలం 1.99 లక్షలు చెల్లించి ఇల్లు సొంతం చేసుకొండి బ్యాంక్‌లోన్. అనూష: 91600 38988.

రోహిణి ఇన్‌ఫ్రావారి శ్రీ విష్ణునివాస్‌లో 2 BHK ఇండిపెండెంట్ హౌసెస్ 30x45 సైజ్, బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. పుల్లయ్య ఇంజినీరింగ్ కాలేజి ప్రక్కన, నందికొట్కూరు రోడ్డు, కర్నూలు. 91600 38988.

TO-LET

Five Flats Available on Single Floor in A Row Balaji Nagar Kurnool, Hyd NH ✆ 09945755615

COMMERCIAL

బిర్లా కృష్ణకాంత్ ప్లాజా నందు II ఫ్లోర్ తూ॥ఉ॥ షాపు మరియు III ఫ్లోర్ 1500 చ॥అ॥ తూ॥ఉ॥ ఆఫీసు, కోచింగ్ సెంటర్స్‌కు బాడుగకు ఇవ్వబడును. @ 88864 89570.

JOBS

Wanted Experienced Trained/ Un Trained Maths Teachers for 5,6,7 Classes. Contact: 90322 79215.

AADHAR Enrollment Work: Required Qualified Operators/ Supervisors in A.P & T.S ✆ 9334395471/ 9608247907. Mail: aadhaarutl@gmail.com

బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై సాఫ్ట్‌వేర్, హర్డ్‌వేర్ మరియు టీచర్స్, కంప్యూటర్ ఆపరేటర్, డేటాఎంట్రీ, ఆఫీసు బాయ్స్, ఇంచార్జీ, సూపర్‌వైజర్స్ ఉద్యోగాల కొరకు సంప్ర॥ 80961 26991.

కర్నూలు, నంద్యాలలోని ప్రముఖ స్కూల్స్, హాస్పిటల్స్, అపార్ట్‌మెంట్స్, ఫ్యాక్టరీస్‌లో పనిచేయుటకు సెక్యురిటి గార్డ్స్ కా॥. భోజనం కలదు. Q: 7th to డిగ్రీ. ✆ 9581776922, 26.

S.K.V.R కంపెనీలకు BSC కెమిస్ట్రీ, ITI ఆల్‌ట్రేడ్స్ హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥ వైజర్స్ కావలెను. జీతం: 10 వేలు to 17 వేలు/ PM రూం+మీల్స్ సౌకర్యం. ✆ 9553650060/ 9553632447

మీజిల్లాలోని కంపెనీలలో Job చేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడ్స్ కావలెను. జీతం 17 వేలు, OT కలదు. బోనస్ 2 వేలు. రూము+ భోజనం ఫ్రీ. 9618961130, 8125188478.

పార్ట్ / ఫుల్‌టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్‌చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు) ✆ 8142004925, 7799899869.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

అర్జెంటుగా కావలెను. హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్ జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th-డిగ్రీ. రూం + భో॥ ఫ్రీ. సంప్ర॥ ప్రముఖ Ltd. కం॥ ✆ 9866192534.

GNM నర్సులు, కంటి అద్దాల ఫిట్టింగ్ మాస్టరు కావలెను. సంప్ర॥ నమ్రత హాస్పిటల్, కొత్తబస్టాండ్ ఎదురుగా, కర్నూలు. Ph: 73867 68616.

మర్చంట్ నేవీలో ఉద్యోగావకాశం. 10th పాస్ లేదా ఫెయిల్, వయస్సు: 17-29 సం॥లు మంచి జీతం, chouguleshippingservice@gmail.com 09206221409.

Ideaలో నంద్యాల పట్టణం నందు పనిచేయుటకు సేల్స్ ప్రమోటర్లు కావలెను. అర్హత: ఇంటర్ పాస్/ ఫెయిల్, 4G ఫోన్ కలిగి ఉండాలి. జీతం: రూ. 15 వేలు. Cont: 94934 50522.

కర్నూలు నగరంలోని ప్రముఖ రెసిడెన్షియల్ విద్యా సంస్థ యందు పనిచేయుటకు లేడి ట్యూటర్లు కావలెను. అర్హత: పి. జి. /బి. టెక్. 77998 88438.

MARKETING / SALES

లేపాక్షి బ్రాండ్ అగరుబత్తి మార్కెటింగ్ కొరకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అసక్తి గలవారు సంప్ర: విక్రాంత్ మార్కెటింగ్, కర్నూలు. Cell: 86393 94646.

FACULTY / TEACHERS

Trained/ Experienced Graduates are Required for Teaching P.S, English, Social, Universal English High School, Near I Town Police Station, Kurnool. Ph: 08518 - 241680.

ఈనాడు క్లాసిఫైడ్స్ ఖర్చు తక్కువ స్పందన ఎక్కువ

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గురుకులంలో అక్రమాలపై విచారణ



విద్యార్థుల నుంచి వివరాలు తెలుసుకొంటున్న గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త కృష్ణమూర్తి

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే: స్థానిక గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, వంట నిర్వహణ సరిగా లేదని, ప్రిన్సిపల్ అక్రమాలకు పాల్పడుతున్నారని పలువురు విద్యార్థులు ప్రిన్సిపల్ కార్యదర్శి రాములుకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో బుధవారం విచారణ నిర్వహించారు. విచారణాధికారిగా వచ్చిన జిల్లా సమన్వయకర్త కృష్ణమూర్తి విద్యార్థులను ఓ గదిలోకి పిలిపించి వివరాలు తెలుసుకొన్నారు. గతేడాది ప్రవేశాల సమయంలో సీట్లు డబ్బులకు అమ్ముకున్నారంటూ వచ్చిన ఆరోపణలపైనా వివరాలు సేకరించారని తెలుస్తోంది. విచారణ అనంతరం కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇదివరకే వంట నిర్వాహకులకు రెండుసార్లు నోటీసులు జారీ చేశామన్నారు. ఇప్పుడు మరోసారి నోటీసులు జారీ చేసి వారి అభిప్రాయాన్ని తెలుసుకొంటామన్నారు. వారిచ్చే వివరణ అనంతరం ఉన్నతాధికారులకు తగు సూచనలతో నివేదిక ప్రిన్సిపల్ కార్యదర్శికి ఇస్తామని చెప్పారు.

సాంకేతిక ఫలాలు సామాన్యులకు చేరువ కావాలి


■ సదస్సులో వీసీ వై.నరసింహులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: రాయలసీమ విశ్వవిద్యాలయంలో భౌతికశాస్త్ర ఆచార్యులు పుణ్యశేషుడు పదవి వీరమణ సందర్భంగా ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఆర్‌యూ పరిపాలన భవనంలోని సెనేట్‌హాల్‌లో రెండురోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. రీసెంట్ ట్రెండ్స్ అండ్ ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ అంశంపై ఏర్పాటు చేసిన సదస్సును ఆర్‌యూ ఉపకులపతి వై. నరసింహులు ప్రారంభించి బ్రోచర్‌ను విడుదల చేశారు. సతీష్‌ధావన్ అంతరిక్ష పరిశోధన సంస్థ పరిశోధకులు ఆర్. వరప్రసాద్, జాతీయ వైజ్ఞానిక సంస్థ భౌతిక శాస్త్ర ఆచార్యులు ఆర్‌ఎల్‌ఎన్ సాయి ప్రసాద్, ఇస్రో శాస్త్రవేత్త రాజారెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆర్‌యూ ఉపకులపతి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో భౌతికశాస్త్రం, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పరిశోధనలు కీలకమైనవని, ప్రస్తుతం సాంకేతిక విప్లవం నడుస్తున్న తరుణంలో ప్రాథమిక స్థాయి పరిశోధనలతో భారతదేశం నేటికీ అంతరిక్ష రంగంలో తమదైన పాత్ర పోషిస్తోందన్నారు. సామాన్య మానవుడికి అత్యంత ఉపయోగకరమైన మొబైల్ యాప్, ఆన్‌లైన్ కోర్సులు, సాంకేతిక అభివృద్ధి లాంటి రంగాలకు భౌతికశాస్త్ర పరిశోధనలు పునాదులు వేశాయన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింక్స్ అంశంతో పరిశోధకులు ముందడుగు వేయడంలో సిద్ధంగా ఉన్నాయన్నారు. అందులో భాగంగానే ఆర్‌యూలో త్రీడీ ప్రింటింగ్ అండ్ స్కానింగ్ టెక్నాలజీ, సౌరవిద్యుత్ కేంద్రంగా మరో ముందడుగు వేయనున్నామన్నారు. యోగి వేమన వర్సిటీ భౌతికశాస్త్ర ఆచార్యులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ వాతావరణం, మార్పులు, అంతరిక్ష పరిశోధన, భౌతిక శాస్త్ర అనువర్తనాలు, రిమోట్ సెన్సింగ్ అంశాలపై చర్చించారు. ఉదయం భారతదేశ అంతరిక్ష పరిశోధన అంశంపై వరప్రసాద్, ఫైబర్ ఆప్టికల్ కమ్యూనికల్ అంశంపై ఆర్‌ఎల్‌ఎన్ సాయిప్రసాద్, మధ్యాహ్నం సోలార్ బ్యాటరీలు, అనువర్తనలు అంశంపై ఆచార్యులు ఎం. రాజారెడ్డి, పదార్థ పరిశోధనలో ఉష్ణగతిక శాస్త్ర పాత్ర అంశంపై ఆర్‌యూ ఆచార్యులు ఎస్. రమణయ్య ప్రసంగించారు. కన్వీనర్ సీవీ. కృష్ణారెడ్డి, మహమ్మద్ దాదా, ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాసరావు, ఆర్. సంజీవరావు, చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ఖాదర్, మధుసూధన్ వర్మ పాల్గొన్నారు.



ప్రచార పత్రాలు విడుదల చేస్తున్న నరసింహులు





ఐదుగురు ఉప తహసీల్దార్లకు పదోన్నతులు

☛ ఆలూరు, గడివేముల తహసీల్దార్లను రిలీవ్ చేసిన కలెక్టర్

కర్నూలు సచివాలయం,న్యూస్‌టుడే: రాష్ట్ర భూపరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి, శాఖాపదోన్నతుల కమిటీ ఆధ్వర్యంలో ఉపతహసీల్దార్లు, తహసీల్దార్లకు పదోన్నతులు కల్పించే అంశంపై సోమవారం డీపీసీ కమిటీ సమావేశమయ్యింది ఈ కమిటీలో జిల్లాకు చెందిన ఐదుగురు ఉపతహసీల్దార్లకు తహసీల్దార్లుగా పదోన్నతులు కల్పించారు. రెండు, మూడు రోజుల్లో జీఓ వెలువడనుంది. ఆ వివరాలు ఇలా..

ఉపతహసీల్దార్లు	ప్రస్తుతం పనిచేస్తున్న స్థానం
వి. శ్రీనివాసులు	శ్రీశైలం ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ కార్యాలయం
ఏ. వేణుగోపాల్‌శర్మ	జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయం
ఎస్. బి భాగ్యలక్ష్మి	కలెక్టరేట్ రెవెన్యూ సెక్షన్
జీఏ పద్మనాభరావు	డోన్ సీఎస్‌డీటీ
డీఎం ప్రేమసాగర్	సాంఘికసంక్షేమశాఖ భూసేకరణ విభాగం

డీటీలకు పదోన్నతులు కల్పిస్తూ జీఓ వచ్చిన అనంతరం కలెక్టరు వారికి తహసీల్దార్లుగా స్థానాలు కేటాయించనున్నారు.

☛ ఇప్పటికే రాష్ట్రంలో 45 మంది తహసీల్దార్లకు ఉపకలెక్టర్లుగా పదోన్నతులు వచ్చాయి. రాయలసీమ జోన్‌లో 15 మందికి రాగా అందులో జిల్లాకు చెందిన నలుగురికి ఉపకలెక్టర్లుగా పదోన్నతులు వచ్చాయి.

జిల్లాలో పనిచేస్తున్న తహసీల్దార్లు చంద్రావతి, రామచంద్రారెడ్డి, పుల్లయ్య, రాజధానిలో పనిచేస్తున్న భాగ్యరేఖలకు ఉపకలెక్టర్లుగా పదోన్నతులు వచ్చాయి. అక్కడ నాలుగు పోస్టులు ఖాళీలు ఏర్పడ్డాయి. సీసీఎల్ఏ నుంచి జిల్లాలో పనిచేస్తున్న ఆస్పరి తహసీల్దారు పీ.వి ప్రసాద్, గడివేముల తహసీల్దారు నాగకళ్యాణిలు రెండేళ్లపాటు తమ సేవా వ్యవధి పూర్తి చేసుకున్నారు. వారిని బుధవారం కలెక్టరు ఎస్.సత్యనారాయణ రిలీవ్ చేశారు. ఈ ఇద్దరు తహసీల్దార్లు సీసీఎల్‌కు వెళ్లారు. గడివేముల డీటీ వెంకటరమణకు ఇన్‌ఛార్జ్ తహసీల్దారుగా బాధ్యతలు అప్పగించారు.

మరో ఆరుగురికి పదోన్నతులు?

ప్రస్తుత డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీలో ఐదుగురు ఉపతహసీల్దార్లకు తహసీల్దార్లుగా పదోన్నతులు కల్పించిన విషయం తెలిసిందే.

డీపీసీ కమిటీ బుధవారం సమావేశం కావాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల సమావేశం వాయిదా పడింది. గురువారం డీపీసీ కమిటీ సమావేశం కానుంది. ఈ డీపీసీలో జిల్లాకు చెందిన ఆరుగురు ఉపతహసీల్దార్ల పేర్లు ఉన్నాయి. వారిలో ఎంత మందికి పదోన్నతులు రానున్నాయో కమిటీ నిర్ణయించనుంది. ఆరుగురికి తహసీల్దార్లుగా పదోన్నతులు రానున్నట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. వారి వివరాలు ఇలా..

సి. చంద్రశేఖరవర్మ	మంత్రాలయం, డీటీ
పి. షేక్ మోహిద్దీన్	బనగానపల్లె డిటీ
ఎ. ఎస్. ఆర్ ప్రభాకర్‌రావు	ఉయ్యాలవాడ డీటీ
కె. కుమారస్వామి డిటీ	డ్వామాలో పనిచేస్తున్నారు
జి. అంజన్‌బాబు, డిటీ	శ్రీశైలం ప్రాజెక్టు,కర్నూలు, డిప్యూటేషన్‌పై కలెక్టర్ సీసీ
బి. ఆదినారాయణ	సీఎస్‌డీటీ, డీఎస్‌వో కార్యాలయం, డిప్యూటేషన్‌పై మీసేవా ఏఓ

జేసీ సీసీ వెంకటేష్‌నాయక్‌కు తహసీల్దారుగా పదోన్నతి



ఆలూరు నియోజకవర్గ ఎన్నికల ఉపతహసీల్దారుగా పనిచేస్తూ డిప్యూటేషన్‌పై జేసీ వద్ద క్యాంపు క్లర్కు(సీసీ)గా పనిచేస్తున్న వెంకటేష్‌నాయక్‌కు తహసీల్దారుగా పదోన్నతి వచ్చింది. ఈమేరకు భూపరిపాలన విభాగం ముఖ్యకార్యదర్శి నుంచి బుధవారం ఉత్తర్వులు వచ్చాయి. ఆయన తహసీల్దారుగా పోస్టింగ్ కోసం కలెక్టరు ఎస్.సత్యనారాయణను, జేసీ ప్రసన్న వెంకటేష్‌లను మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించుకున్నారు. గురువారం తహసీల్దారుగా పోస్టింగ్ ఇవ్వనున్నారు.

విద్యుత్తు ఒప్పంద కార్మికులకు న్యాయం చేయాలి



డీఈఈకి సమ్మె తాఖీదు ఇస్తున్న సంఘం నాయకులు

కర్నూలు జిల్లా పరిషత్, న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో విద్యుత్తు ఒప్పంద కార్మికుల భద్రత కోసం ప్రకటించిన అంశాలను అమలు చేయాలని, సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని.. లేని పక్షంలో సమ్మెలోకి వెళతామని హెచ్చరిస్తూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఒప్పంద కార్మికుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆ శాఖ కర్నూలు డివిజన్ డీఈఈ శ్రీనివాస్‌కు సమ్మె నోటీస్ ఇచ్చారు. అంతకు ముందు సర్కిల్ కార్యాలయం నుంచి పవర్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నాగరాజు, మనోహర్‌రెడ్డి, అజ్మతుల్లా, చక్రపాణి, రాజగోపాల్‌రావు, సుధాకర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అదనపు కట్నం కోసం వేధించిన భర్త, అత్తకు జైలు శిక్ష, జరిమానా

కర్నూలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: ప్రేమ వివాహం చేసుకొని అదనపు కట్నం కోసం వేధించిన భర్త నంద్యాల నూనెపల్లెకు చెందిన కడగండ్ల గురురాఘవేంద్రకు మూడేళ్ల జైలు శిక్ష రూ.10,500 జరిమానా, అత్త కె.సుభద్రమ్మకు ఏడాది జైలు శిక్ష రూ.3,500 జరిమానా విధిస్తూ స్పెషల్ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ ఎం.బాబు బుధవారం తీర్పు చెప్పారు. 2014 నవంబరు 15న కర్నూలు నగరం నంద్యాల గేటులో ఉన్న ఎన్.పద్మజ నంద్యాలకు చెందిన కె.గురురాఘవేంద్రలు ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరు బంధువులు అంతకు ముందు కలిసి తిరుగుతూ ప్రేమించుకున్నారు. ఈ వివాహాన్ని రాఘవేంద్ర తల్లి సుభద్రమ్మ అంగీకరించకపోవడంతో పెద్దలు పంచాయితీ పెట్టారు. ఇందులో రూ.3 లక్షల కట్నం రెండు తులాల బంగారం ఇచ్చేలా నిర్ణయించారు. ఇది జరిగిన కొన్నాళ్లకే మరింత అదనపు కట్నం కోసం ఒత్తిడి చేస్తూ వేధించారు. బలవంతంగా అబార్షన్ చేయించారు. చివరికి ఇచ్చిన కట్నం తిరిగి ఇచ్చేస్తాం విడాకులు ఇవ్వాలని సతాయించారు. చేసేది లేక ఫిర్యాది పద్మజ 2015 అక్టోబరు 28న కర్నూలు మహిళా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ తర్వాత నేరం రుజువు కావడంతో నిందితులకు జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ కృష్ణారెడ్డి వాదించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



వెంకటసుబ్బయ్య మృతదేహం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: మార్కాపురం విజయాటాకీస్ ప్రాంతంలోని ఆయేషా మసీదు సమీపంలో మంగళవారం రాత్రి... ఓ వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతిచెందాడు. పట్టణ ఎస్సై బి.శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు... కర్నూలు జిల్లా నంద్యాల మండలం గుంతనాలకు చెందిన ముల్లపాటి వెంకటసుబ్బయ్య (38) బట్టల వ్యాపారం చేసుకుంటూ గత నాలుగేళ్లుగా మార్కాపురంలోనే ఉంటున్నారు. నికరంపల్లి గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి అనే మహిళతో మసీదు సమీపంలోని ఓ ఇంటిలో సహజీవనం చేస్తున్నారు. వీరికి ఓ కుమారుడు. మంగళవారం సాయంత్రం బజారుకు వెళ్లిన వెంకటసుబ్బయ్య ఇంట్లోకి కావాల్సిన వంట సామగ్రిని తెచ్చాడు. సుమారు 8 గంటల సమయంలో ఇంట్లో కుమారుడితో కలిసి ఆడుకుంటుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో ఆందోళనకు గురైన ఆదిలక్ష్మి సమీపంలోని ఓ ఆర్ఎంపీ వైద్యుడిని తీసుకొచ్చింది. అప్పటికే ఆయన మృతిచెందినట్లు ఆర్ఎంపీ వైద్యుడు తేల్చాడు. ఈ నేపథ్యంలో ఆదిలక్ష్మి... మృతదేహాన్ని అక్కడే వదిలేసి పెద్దారవీడు మండలం సుంకేసులలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లింది. పరిసర నివాసితుల ద్వారా సమాచారం అందుకున్న వీఆర్వో గాలిబ్ బుధవారం ఉదయం విషయాన్ని పట్టణ పోలీసులకు తెలియజేశారు. ఎస్సై బి.శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరకుని మృతదేహాన్ని పరిశీలించారు. ముక్కులోంచి రక్తం కారుతుండడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.

డెంగీ వ్యాధితో బాలుడి మృత్యువాత



రోదిస్తున్న బంధువులు

పగిడ్యాల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని సంకిరేణి పల్లె గ్రామానికి చెందిన శ్రీనివాస నాయుడు, రాధమ్మల కుమారుడు తులసీనాథ్ (5) డెంగీ వ్యాధితో బుధవారం మృతి చెందినట్లు ఆ కుటుంబీకులు తెలిపారు. గత వారంరోజులుగా కర్నూలులోని ఓ ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారన్నారు. ఈ దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం. కాగ పెద్దవాడైన తులసీనాథ్ మృతితో శోక సంద్రంలో మునిగారు. వైద్యాధికారి విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. ఆ కుటుంబం రుద్రవరం మండలం ఆలమూరులో నివాసం ఉండేవారని, అక్కడే ఆ బాలుడికి జ్వరం రాగా చికిత్స నిమిత్తం కర్నూలుకి తరలించారన్నారు. మండలంలో ఎక్కడ డెంగీ లక్షణాలుతో ఎవరూ బాధపడుతున్న సమాచారం లేదన్నారు. అయినా వర్షాకాలం కనుక చిన్నారుల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు.

మాజీ సర్పంచి ఆత్మహత్య



మృతి చెందిన రామలింగడు

ఆదోని నేరవిభాగం, ఆస్పరి, న్యూస్‌టుడే : ఆస్పరి మండల పరిధిలోని శంకర బండకు చెందిన మాజీ సర్పంచి రామలింగడు (50) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి పురుగుమందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు. గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటిన ఆదోని ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందారు.

విద్యుదాఘాతానికి కౌలురైతు బలి

- ☛ ఒకరి పరిస్థితి విషమం..మరో వ్యక్తికి తీవ్రగాయాలు
- ☛ విద్యుత్తు తీగలు తొలగిస్తుండగా ప్రమాదం
- ☛ అధికారుల నిర్లక్ష్యంతోనే గ్రామస్థులు ఆవేదన



మృతుడు నారాయణ, తీవ్రంగా గాయపడిన ఏసు, సంజీవ



మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబీకులు

చిన్నబోధనం (చాగలమర్రి), న్యూస్‌టుడే: గ్రామ పొలాల్లో విద్యుదాఘాతానికి గురై బుధవారం పెద్దబోధనం గ్రామానికి చెందిన కౌలురైతు నారాయణ(35) అక్కడికక్కడే మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన ఏసు, సంజీవ తీవ్రంగా గాయపడ్డారు. పెద్దబోధనం గ్రామానికి చెందిన నారాయణ అనే కౌలు రైతు చిన్నబోధనంలో 12 ఎకరాలు కౌలుకు చేస్తున్నారు.

నారుమడిని చేసేందుకు తన సొంత ట్రాక్టరు డ్రైవరు ఏసుతో పాటు మరో కూలీ సంజీవతో కలసి పొలానికి వెళ్లారు. వర్షాలు కురవడంతో పొలంలో విద్యుత్తు స్తంభం కిందపడిపోయింది. దీంతో విద్యుత్తు స్తంభాన్ని, తీగలను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. విద్యుత్తు తీగలను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న మరో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు తీగలు తగలడంతో నారాయణ అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. తీవ్రంగా గాయపడ్డ ఏసును 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంజీవయ్యకు స్థానిక కేరళ ఆసుపత్రిలో చికిత్సలు చేయించారు. ఇంటి పెద్దను కోల్పోవడంతో భార్య, మృతుడి పిల్లలు కన్నీరుమున్నీరయ్యారు.



ప్రమాదానికి కారణమైన విద్యుత్తు తీగలు

విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ దారుణం

చిన్నబోధనం పొలాల్లో విద్యుదాఘాతానికి గురై నారాయణ మృతి చెందడానికి విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యమే కారణమని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కింద పడిన స్తంభాన్ని సరిచేసి, తీగలను తొలగించాలని అధికారులను ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని, అడ్డుగా ఉన్న తీగలను తీసేందుకు పోయి రైతు మృతి చెందినట్లు చెప్పారు.



వ్యాయామ ఉపాధ్యాయుడి సారధ్యంలో సాధన చేస్తున్న క్రీడాకారులు

■ కబడ్డీలో రాణిస్తున్న యువ క్రీడాకారులు
■ రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ
■ పలువురి చేత ప్రశంసలు

కూత పెడితే.. పతకాలు వెంటే

వారంతా మధ్య తరగతి కుటుంబాల నుంచి వచ్చారు. కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తున్నారు. క్రీడల్లో తమదైన శైలిలో రాణిస్తూ పలువురి ప్రముఖుల చేత శభాష్ అనిపించుకున్నారు. వీరికి కబడ్డీ క్రీడ అంటే ఎంతో మక్కువ. కూతపెడితే పతకాలు రావాల్సిందే. పాఠశాల స్థాయిలోనే వ్యాయామ ఉపాధ్యాయుడి దగ్గర తర్ఫీదు పొంది నైపుణ్యాన్ని పెంపొందించుకున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఆయా ప్రాంతాల్లోని ప్రముఖుల చేత ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందుకున్నారు. డోన్‌కు చెందిన ఆ యువ క్రీడాకారుల విజయగాథపై స్ఫూర్తిదాయక కథనం.

-న్యూస్‌టుడే, డోన్ పట్టణం

జాతీయస్థాయిలో నాలుగు సార్లు ప్రతిభ



కబడ్డీలో ఆసక్తి పెంచుకుని జాతీయ స్థాయిలో నాలుగు సార్లు ప్రతిభ సాధించారు ఎస్. ఖాసీంవలి వ్యాయామ ఉపాధ్యాయుడు సుధాకర్ దగ్గర తర్ఫీదు పొంది నైపుణ్యాన్ని పెంపొందించుకున్నారు. వివిధ ప్రాంతాల్లో జోనల్, జిల్లా స్థాయిలో జరిగిన కబడ్డీ పోటీల్లో సత్తా చాటారు. ప్రస్తుతం డోన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ ద్వితీయ సంవత్సరం అభ్యసిస్తున్నారు. కర్నూలు, మెదక్‌లోని సిద్దిపేట, కరీంనగర్, చిత్తూరు, కాకినాడ వంటి ప్రాంతాల్లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టు తరపున పాల్గొన్నారు. తన ఉత్తమ ఆటతీరుతో జాతీయ స్థాయిలో చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ జరిగిన పోటీల్లో రాణించారు. తాజాగా హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో రాష్ట్ర జట్టు తరపున పాల్గొని తనదైన శైలిలో నైపుణ్యాన్ని కనబరిచి పతకాలను సాధించి ఇతర యువకులకు ఆదర్శంగా నిలిచారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మరింత ప్రతిభ చాటి క్రీడా కోటలో ఉద్యోగం సాధించాలన్నదే తన ధ్యేమని చెబుతున్నారు.

ఎస్సై ఉద్యోగమే లక్ష్యంగా క్రీడా సాధన



డోన్‌లోని కొండపేటకు చెందిన ప్రసాద్, లక్ష్మి దంపతుల కుమారుడు పి.పవన్‌కల్యాణ్. తండ్రి లారీ డ్రైవరుగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పట్టణంలోని వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు బి. సుధాకర్ తర్ఫీదుతో కబడ్డీలో నైపుణ్యాన్ని సాధిస్తున్నారు. జోనల్, జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో తన సత్తా చాటి పతకాలను ఒడిసిపట్టారు. ఇదే స్ఫూర్తితో విజయనగరంలో రెండుసార్లు, హిందూపురంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరపున పాల్గొని అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించారు. నల్గొండలో జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున పాల్గొని పతకాలుసాధించారు. ఎస్సై కావాలన్నదే తన లక్ష్యమంటున్నారు.

అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేస్తాం

- బి. సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు, డోన్.



కబడ్డీతో పాటు స్పోర్ట్స్, అథ్లెటిక్స్‌లో ఎంతో మంది విద్యార్థులకు మెలకువలు, నైపుణ్యాలను పెంపొందిస్తున్నాం. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచేలా చేశాం. పలువురు విద్యార్థులు క్రీడా పాఠశాలలకు ఎంపికై అభ్యసిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటకునేలా చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాం. క్రీడలపై ప్రభుత్వం ప్రోత్సహిస్తే ప్రతిభావంతులైన క్రీడాకారులు సత్తాను దేశనలుమూలలా చాటుకోవడానికి అవకాశం ఉంటుంది.

అంతర్జాతీయ స్థాయిలో మెరవాలని..



అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని రాణించాలన్నదే ధ్యేయ మంటున్నారు కె.శివప్రసాద్. ఆర్‌యూ విశ్వవిద్యాలయం తరపున 2017 ఫిబ్రవరిలో చెన్నై వెల్టెక్‌లో జరిగిన సౌత్‌జోన్ కబడ్డీ పోటీలో పాల్గొని తన వంతు బాధ్యతగా ప్రతిభ కనబరిచారు. ఇతనిది డోన్‌లోని కొండపేట. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బీకాం అభ్యసిస్తున్నారు. పాఠశాల స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయుడు అందిస్తున్న మెలకువలు, నైపుణ్యంతో రాటుదేరారు. ప్రకాశం, చిత్తూరు, విశాఖ , విజయనగరం వంటి ప్రాంతాల్లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో తనదైన శైలిలో ప్రతిభ చాటి పతకాలను, జ్ఞాపికలను అందుకుని పలువురి ప్రముఖుల చేత మెప్పు పొందారు. అంతర్జాతీయ స్థాయి పోటీలే లక్ష్యంగా సాధన చేస్తున్నారు.


సత్తాతో బంగారు పతకం



జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాలన్నదే ధ్యేయమంటున్నారు ఎం.దేవేంద్రనాయుడు. స్వగ్రామం మండలపరిధిలోని వెంకటాపురం. తల్లిదండ్రులు రమేష్, సువర్ణ. తండ్రి సెంట్రింగ్ పని చేస్తూ తనయున్ని చదివిస్తున్నారు. డోన్ పాతపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదోతరగతి ఆంగ్లమాధ్యమం అభ్యసిస్తున్నారు. విద్యార్థి దశ నుంచి కబడ్డీ క్రీడపై మక్కువ పెంచుకున్నారు. కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి పైకా క్రీడల్లో ప్రథమస్థానం కైవసం చేసుకుని బంగారు పతకాన్ని సాధించారు. 2016 డిసెంబరులో అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయిలో జరిగిన కబడ్డీ పోటీల్లో తనదైన శైలిలో నైపుణ్యాన్ని ప్రదర్శించి అక్కడి అధికారులతో ప్రశంసాపత్రాలు అందుకున్నారు. భవిష్యత్తులో కబడ్డీలో మరింత నైపుణ్యాన్ని కనబరిచి క్రీడా కోటలో మంచి ఉద్యోగాన్ని పొందుతాననే ధీమా వ్యక్తం చేస్తున్నారు దేవేంద్రనాయుడు.

చెక్కు చిక్కులు..!

■ రోజురోజుకీ పెరుగుతున్న 'చెల్లని' ఆర్థిక ప్రగతి
■ నిలిచిపోతున్న రూ.కోట్ల లావాదేవీలు
■ వృద్ధులు, విద్యార్థుల్లోనే అధికం
■ నిరక్షరాస్యులదీ అదే తీరు
కనీస జాగ్రత్తలతో బయటపడదాం



సంతకాల్లో తేడాలు.. రాతల్లో కొట్టివేతలు, అక్షరాల మధ్య దూరం పెరగడం, కొన్ని అక్షరాలు కనిపించకపోవడం, తప్పులు దొర్లడం లాంటి వివిధ కారణాలతో చెక్కులు పనికి రాకుండా పోతున్నాయి. దీంతో రూ.వందల నుంచి రూ.కోట్లలో లావాదేవీలు నిలిచిపోతున్నాయి. ఖాతాదారుల మానసిక స్థితి, తొందరపాటు తనం, వయస్సు ప్రభావం, శారీరక మార్పులు ఇందుకు కారణమవుతున్నాయి. దీంతో అటు బ్యాంకర్లకు పని భారం పెరగడంతో పాటు ఇటు ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. ఇదే క్రమంలో కొన్ని న్యాయస్థానాల్లో వాజ్యాల వరకు పోతున్నాయి. ఇలా కొన్ని వందల సంఖ్యలో జిల్లాలో 'చెక్కులు' చెల్లనివిగా ఉంటున్నాయి. ఈనేపథ్యంలో చెక్కులపై సంతాకాలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. ఇతరత్రా అంశాలపై నిపుణుల సలహాలు.. సూచనలతో కూడిన 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

-న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

జిల్లాలో 30 ప్రభుత్వ, ప్రైవేటు రంగాల బ్యాంకులు ఉన్నాయి. వీటికి జిల్లా వ్యాప్తంగా 54 మండల కేంద్రాలు, 300కు పైగా గ్రామాలు, 10 మున్సిపాల్టీల పరిధిలో 430 శాఖలు ఉన్నాయి. జిల్లా జనాభా 40.46 లక్షలు కాగా 10.90 లక్షల కుటుంబాలు ఉన్నాయి. వీరిలో 24.10 లక్షల మందికి బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. కర్నూలు, నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, డోన్, ఆళ్లగడ్డ, బేతంచర్ల, ఆత్మకూరు, బనగానపల్లె, మంత్రాలయం, నందికొట్కూరు లాంటి పట్టణ బ్యాంకులతో పాటు చాగలమర్రి, అవుకు, కొలిమిగుండ్ల, శ్రీశైలం ప్రాంతాల్లో రోజుకు వందల సంఖ్యలో చెక్కుల లావాదేవీలు సాగుతున్నాయి. 430 శాఖలకు సంబంధించి రోజుకు సగటున మూడు వేల వరకు చెక్కుల లావాదేవీలు సాగుతున్నాయి. నెలలో 70 వేల వరకు జిల్లా చెక్కుల లావాదేవీలు ఉంటున్నాయి. రెండు నుంచి మూడు శాతం చెక్కులు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు బ్యాంకర్లు చెబుతున్నారు.

తిరస్కరణకు కారణాలు అవే

జిల్లాలో ఏటా 20 వేలకు పైగా చెక్కులు ఏదో ఒక కారణంతో బ్యాంకర్లను, ఖాతాదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. చాలా మంది ద్విచక్ర, త్రిచక్ర వాహనాలతో పాటు లారీలు, కార్లు, ట్రాక్టర్ల కొనుగోలుకు పెద్ద ఎత్తున రుణాలు తీసుకుంటున్నారు. వీరు బ్యాంకులతో పాటు ప్రైవేట్ సంస్థలు, ఫైనాన్సులు, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటూ చెక్కులపై సంతకాలు చేసి ఇస్తున్నారు. రుణ కంతులు ఏళ్ల కొద్దీ ఉంటున్నాయి. ఈ క్రమంలో మొదట చేసిన సంతకాలకు చివర్లో చేసిన వాటికి తేడాలు ఉంటున్నాయి. దీంతో బ్యాంకర్లు పార్టీలను పిలిపించి కాని ఖాతాదారులతో మరోసారి సంతకాలు చేయించి కాని, దరఖాస్తుతో పాటు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలు సరిచూసుకుని మళ్లీ చెక్కులు జారీ చేయడం, సంతకాలు కాని తీసుకోవడం గాని చేస్తున్నాయి. ఈ క్రమంలో కొందరు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆటో ఫైనాన్స్‌కు సంబంధించిన లావాదేవీలు, వడ్డీలకు సంబంధించిన లావాదేవీలు ఇవి ఎక్కువగా కనిపిస్తున్నాయి.

చెక్కుల క్లియరెన్స్ తీరు

సామాజిక పింఛన్లు నుంచి ఉపకార వేతనాలు, రుణాలు, రాయితీలు, నగదు రహిత లావాదేవీలు అన్ని బ్యాంకు ఖాతాల ద్వారనే సాగుతున్నాయి. ఇందులో భాగంగా వేగంగా చెల్లింపులు చేయడానికి వీలుగా రిజర్వు బ్యాంకు చెక్కుల విధానానికి పెద్ద పీట వేసింది. దీని ప్రకారం బ్యాంకులు కూడా పలు భద్రతా చర్యలు తీసుకుని ఖాతాదారులకు చెక్కులు ఇస్తుంది. ఖాతాదారులు ఏ ప్రాంతాలోని బ్యాంకులో కాని చెక్కులు జమ చేసినా సదరు బ్యాంకు అధికారులు దాని సర్వీసు బ్యాంకుకు స్కాన్ చేసి పంపుతున్నారు. అక్కడ వాటిని పరిశీలించి ఆ చెక్కు చెల్లుతుందో లేదో వెంటనే తేల్చేసి మరుసటి రోజు సాయంత్రం కల్లా 'క్లియర్' చేస్తారు. వెంటనే చెక్కు నగదు క్లియర్ అయితే అయిందని లేకపోతే బౌన్స్ అయిందని, ఇది కాకపోతే వివిధ కారణాలు చూసి తిరస్కరిస్తున్నట్లు బ్యాంకర్లు చెబుతున్నారు.

చెక్కులు ఎందుకు చెల్లడం లేదంటే?

● పాడైపోయిన చెక్కులను మార్చుకోకూండా అలాగే వినియోగిస్తుండటంతో వీటిపై రాసే రాతలు సరిగా ఉండక వివాదాలకు కారణం అవుతున్నాయి. ● అప్పు కట్టకుండా ఎగ్గొట్టే చర్యల్లో కొంత మంది కావాలనే చెక్కులపై సంతకాలు మారుస్తుంటారు. ● ఎప్పుడో సంతకం తీసుకుని వాటిని క్లియరెన్స్‌కు ఎప్పుడో పంపిస్తుంటారు. తేదీ వేసి చెక్కుపై సంతకం చేసి ఇస్తే దాని విలువ కేవలం మూడు నెలలు మాత్రమే ఉంటుంది. అలా కాకుండా చెక్కుపై కేవలం సంతకం మాత్రమే చేసి ఎప్పుడో క్లియరెన్సుకు పంపితే కూడా సాధారణంగా కొన్ని పరిస్థితుల్లో తేడాలు కనిపిస్తాయి.

కనీస జాగ్రత్తలు తీసుకుందాం

చెక్కు జారీ చేసిన తరువాత వివిధ కారణాలతో చెల్లుబాటు కాకపోతే బ్యాంకులు జరిమానా విధిస్తాయి. ఇవి రూ.50 నుంచి ఆయా బ్యాంకులు నిర్ధేశించుకున్న రుసుముల ప్రకారం రూ.500 వరకు అపరాధ రుసుం విధిస్తారు. కొన్ని సార్లు ఇవి కేసుల నమోదు వరకు వెళ్లే అవకాశం ఉంటుంది. అందుకే చెక్కుపై సంతకాలు చేసేటప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకోవాలి. ● ఎప్పుడు సంతకం చేసినా మొదట నమోదైన దాంతో పోలిస్తే కచ్చితంగా 90 శాతం వరకైనా సరిపోయే విధంగా ఉండాలి. అందుకే మొదట చేసిన దాన్ని మరచిపోకుండా అప్పుడప్పుడూ ఖాళీ సమయంలో సాధన చేయాలి. ● ఏదో సంతకం కదా అని ఇష్టం వచ్చినట్లు చేయకుండా ఎప్పుడు చేసినా ఒకే విధంగా ఉండే విధంగా మీ దస్తూరిని మీ శైలిలోనే రాయాలి. ● పిచ్చి గీతాలతో కాకుండా ఇతరులు మీ సంతకాన్ని అనుకరించకుండా మీకు మాత్రమే సొంతం అయ్యే విధంగా చూడచక్కనైన మార్గాన్ని ఎన్నుకోవాలి. ● సాధ్యమైనంత వరకు చెక్కుపై సంతకం చేసేటప్పుడు మీ పెన్నుతోనే చేయండి. కుదురుగా సంతకం చేయాలి. హడావిడిగా చేస్తే తప్పులు దొర్లవచ్చు. మధ్య అక్షరాలు ఎగిరిపోవచ్చు. అక్షర దోషాలకు తావివ్వకుండా నిదానం పాటించాలి. ● చెక్కు పుస్తకాలను ఎక్కడంటే అక్కడ పెట్టకుండా తేమకు నానకుండా, చెదలు పట్టకుండా చెదరని స్థలంలో పెడితే చెక్కు కాగితంలో నాణ్యత లోపాలు ఉండవు. ● చెక్ లావాదేవీ పద్ధతి 2010 ప్రకారం జారీ అయిన చెక్కులను మాత్రమే వినియోగించాలి. అంతకుముందు అంటే 2010 ముందు ఉన్న చెక్కులను ఆయా బ్యాంకులను వెనక్కి తిరిగి ఇచ్చేయాలి. ● ఖాళీ చెక్కు, పోస్ట్ పెయిడ్ చెక్కులను ఇవ్వకూడదు. ఈ విషయాన్ని ఖాతాదారుడు గమనించాలి.



సంతకాల్లో లోపాలు ఎవరిలో ఎక్కువంటే?

● పెద్దగా చదువు లేక కేవలం సంతకం చేసే వారు తాము మొదట చేసిన సంతకాన్ని కాలక్రమంలో అదే విధంగా చేయలేకపోతున్నారు. ఇదే సమయంలో 60 ఏళ్లు దాటిన వృద్ధుల్లో శారీరక కదలికలు మునపటిలా లేక సంతకాల్లో తేడాలు కనిపిస్తున్నాయి.
● విద్యార్థి దశలో ఉన్న సంతకం యవ్వన దశలోకి రాగానే రాతలు మారి ఇబ్బందులు వస్తుంటాయి. మరో వైపు వివిధ వ్యాధుల బారిన పడినవారు కూడా ఆరోగ్యంగా ఉన్నప్పుడు చేసిన సంతకం తదనంతరం కాలంలో చేస్తున్న దానికి పోలి ఉండటం లేదు.
● ఎముకలు, కీళ్ల వ్యాధుల బారిన పడిన వారి సంతకాల్లో తరచూ మార్పులు వస్తుంటాయి. పార్కిన్ సన్ వ్యాధిగ్రస్థులు కచ్చితంగా సంతకాలు స్థిరంగా చేయలేరు.
● యాంత్రీకరణ, వేగవంతమైన జీవన విధానం, పాశ్చాత్యీకరణ, ఆహార అలవాట్లు, మతిమరుపు, కుటుంబ సమస్యలు, శక్తికి మించి పనిచేయడం, అసహజ జీవన విధానం, దురలవాట్లు ఉన్న వారిలో ఏదాది ఒకసారి కచ్చితమైన మార్పులు వస్తుంటాయి. అది సంతకాల్లో తేడాలు చూపుతాయి.

చిన్న తప్పులు ఉంటే సర్దుబాటు చేస్తాం

- హరికృష్ణ, సీనియర్ మేనేజరు, విజయాబ్యాంకు, నంద్యాల



సంతకాల్లో చిన్న తప్పులు ఉంటే సరి చేస్తాం. మొదట చేసిన సంతకం చివర చేసిన దానికి పోల్చి చూసుకుంటాం. అనుమానం వస్తే ఖాతాదారుని దరఖాస్తును పరిశీలించి సొంత డిక్లరేషన్ తీసుకుంటాం. కొద్దిగా నిరక్షరాస్యులు, వృద్ధుల్లోనే తేడాలు ఉంటున్నాయి. దీంతో వారి లావాదేవీలను పరిశీలించి అవసరమైతే కొత్తగా మళ్లీ తీసుకుంటాం.

డిజిటల్ లావాదేవీలు వస్తే ఇబ్బంది ఉండదు

- చంద్రశేఖర్, వ్యాపారి




డిజిటల్ లావాదేవీలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ఇబ్బంది ఉండదు. గతంలో మా కుటుంబంలో కూడా చెక్కుపై సంతకాల్లో తేడాలు రావడంతో లావాదేవీలు ఆలస్యమయ్యాయి. చెక్కు రహిత సేవల్లో భాగంగా నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ విధానం పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ఇబ్బందులు ఉండవు. ఆన్‌లైన్ బ్యాంకింగ్ మరింతగా విస్తరించాలి.

త్రిశూల తాటి

బనగానపల్లి మండల పరిధిలోని చిన్నరాజుపాలెం గ్రామశివారులో ఉన్న తాటివనంలో ఒక తాటి చెట్టుకు కాండాలను పోలిన మూడు కొమ్మలు ఉండి పలువురిని ఆశ్చర్యపరుస్తోంది. సాధారణంగా తాటి చెట్టుకు ఒకే కాండం ఉంటుంది. మూడు కాండాలు ఉండటం అత్యంత అరుదుగా ఉంటుంది. ఇవి ముక్కంటి త్రిశూలాన్ని పోలి ఉండటంతో అందరూ ఆసక్తిగా గమనిస్తుంటారు.

- న్యూస్‌టుడే, చిన్నరాజుపాలెం (బనగానపల్లి గ్రామీణ)



ఊరికి ఉపకారులు

■ స్వగ్రామాల్లో విద్యా ప్రగతికి చేయూత
■ ఏళ్లుగా సమాజసేవలో జీవితం

అన్ని దానాల్లో కంటే విద్యాదానం గొప్పది. ప్రతిభగల పేద విద్యార్థులను ప్రోత్సహిస్తే.. ఆ కుటుంబం బాగుపడుతుంది. తద్వారా అక్షర జ్యోతులు వెలుగుతాయి. దీన్ని నమ్మిన కొందరు ఆకోవలోనే సేవలందిస్తూ.. పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఇంతకీ వారెవరు.. వారందించిన సేవలపై స్ఫూర్తిదాయక కథనం.

-న్యూస్‌టుడే, డోన్ గ్రామీణ, వెల్దుర్తి



కంచాలు పంపిణీ చేస్తున్న మల్లికార్జున నాయుడు

డోన్ మండలంలోని యు.కొత్తపల్లెకు చెందిన చాటకొండ మద్దయ్య 12 ఏళ్లుగా పేద విద్యార్థుల విద్యా ప్రగతికి కృషి చేస్తున్నారు. ఇతను స్వగ్రామంలోనే చదివి బ్యాంకులో ఉద్యోగం సాధించారు. అనంతరం పదవీ విరమణ చేశారు. చదువు విలువ తెలుసుకున్న ఇతను ఇద్దరు కుమారులను ఉన్నతంగా చదివించారు. ఇద్దరు కుమారులు సాఫ్ట్‌వేర్ రంగంలో రాణిస్తున్నారు. ఒకరు విదేశాల్లో ఉండగా మరొకరు చెన్నైలో ఉద్యోగంలో ఉన్నారు. ఇలా కుమారులు ఉన్నత చదువులతో రాణిస్తుండటంతో సొంత గ్రామంలోని ప్రతి విద్యార్థి మంచి ఉన్నతస్థాయిలో ఉండాలనే ఆశయంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. 12 ఏళ్లుగా ఏటా రూ.40 వేల ఖర్చుతో విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు, విద్యా సామగ్రిని అందిస్తున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం రూ.80 వేల వరకు వెచ్చించి వేదిక నిర్మించారు. ఊపిరి ఉన్నన్ని నాళ్లు సేవలో తరిస్తానని చెరబుతున్నారు మద్దయ్య.



మద్దయ్య దంపతులను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

ఉన్నంతలో తోటి వారికి చేయూత : వెల్దుర్తిలోని మల్లికార్జున నాయుడు విద్యార్థుల చదువుల కోసం, సమాజ సేవకు అనునిత్యం కృషి చేస్తూ.. ప్రత్యేకతను చాటుకుంటున్నారు. గత 20 ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లోని నిరుపేద విద్యార్థులకు కంచాలు, రాతపుస్తకాలు, ఇతరత్రా విద్యా సామగ్రిని అందిస్తూ.. వారిని ప్రోత్సహిస్తున్నారు. పాఠశాలకు ఏ అవసరం వచ్చినా ముందుంటున్నారు. వీటితో పాటు బాలికల వసతి గృహంలో రేకులషెడ్డు నిర్మాణానికి సొంత నిధులు వెచ్చించారు. వెల్దుర్తిలో నూతనంగా నిర్మించిన గాయత్రీదేవీ ఆలయానికి రూ.30 వేలు అందించారు. నిరుపేద మహిళలకు చీరల పంపిణీ చేస్తున్నారు.

■ చక్కగా కూరగాయలు, పండ్ల సాగు
■ పెరుగుతున్న ధరలకు ఇదే ఉపశమనం
■ ఉద్యానశాఖ రాయితీలతో ప్రోత్సాహం



ఇంటిపైకప్పే.. ఉద్యానవనం



కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : రోజురోజుకు పెరుగుతున్న కూరగాయలు, పండ్ల ధరల నుంచి ఉపశమనం పొందేందుకు ఉద్యానశాఖ చక్కని పద్ధతులను ప్రజల ముందుకు తెచ్చింది. పట్టణ, నగర ప్రాంతాల్లో జనసాంద్రత ఎక్కుగా ఉండి ఖాళీ ప్రదేశాలు తక్కువగా ఉంటాయి. ఎక్కువ ఉన్న జనసాంద్రతకు కూరగాయాలు వినియోగం ఎక్కువై ఖర్చు పెరిగిపోతుంది. ఇంటి కప్పుపై ఉన్న ఖాళీ స్థలంలో కుండీల సహకారంతో కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలు, మహిళలకు ఇష్టమైన పూలు పెంచుకుని ఖర్చు తగ్గించుకుని పరిశుభ్రమైన, నాణ్యమైన కూరగాయలను అప్పటికప్పుడే పొందటంతో కూరగాయల బెంగ తీరుతుందని కర్నూలు ఉద్యాన శాఖ అధికారి మధు మోహన్‌గౌడ్ చెబుతున్నారు. నగరంలో ఉద్యానశాఖ, నగరపాలక సంస్థల ఆధ్వర్యంలో ఇంటిపై తోటల పెంపకం ప్రకియను చెపట్టామన్నారు. ప్రభుత్వం రూ.3 వేలు రాయితీ ఇస్తుందన్నారు. ఆసక్తి ఉన్న నగరవాసులు టోల్ ఫ్రీ నెంబరు 18004259766, నగరపాలక సంస్థ 08518-225195, ఉద్యానశాఖ 08518-277194 కార్యాలయాల నెంబర్లుకు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని సూచిస్తున్నారు.

ఇంటిపై ఖాళీ ప్రదేశం ఉంటే చాలు..

ఇంటిపై ఉన్న ఖాళీ ప్రదేశాన్ని బట్టి కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. పైన పోసిన నీళ్లు బయటికి పోవడానికి రంధ్రాలు పెట్టాలి. కుండీలు, కంటైనర్లు, ప్లాస్టిక్ డ్రమ్ములు, బకేట్లు, థర్మకోల్ బ్యాక్సు, ప్లాస్టిక్ పైపులు, టైర్లు వంటివి పక్కకు తీసివేసిన వాటిని ఉపయోగించుకోవచ్చు. ● సేంద్రియ పద్ధతిలో పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, ఔషధ మొక్కలు పెంచి మానసిక ఒత్తిడి, అలసట నుంచి బయటపడవచ్చు. ముఖ్యంగా వాతావరణ కాలుష్యం నివారించి ఇంట్లో వాళ్లంతా స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను పొంది జీవన ప్రమాణాలు పెంచుకోవచ్చు.



ఇంటి కప్పుపై పెంచిన కూరగాయాలు

అనువైన మొక్కల రకాలు

ఆకుకూరలు, దుంప కూరగాయలు, శీతకాలపు కూరగాయలు, కాయకూరలు, పండ్లు ఇంటిపై పెంచేందుకు అనువైనవి. **ఆకుకూరలు :** గోంగూర, కోత్తిమీర, తోటకూర, మెంతికూర, పుదీన, చుక్కకూర, బచ్చలికూర **దుంప కూరగాయలు :** బీట్‌రూట్, క్యారెట్, ముల్లంగి, ఉల్లి, ఆలుగడ్డ, అల్లం, చామదుంప **శీతకాలపు కూరగాయలు :** క్యాలీఫ్లవర్, క్యాబేజీ, నూల్‌కోల్ **కాయకూరలు:** టమోటా, వంకాయ, బెండకాయ, కూర మిరప, గోరుచిక్కుడు, బీర, కాకర, సోర, పోట్లకాయ, కరివేపాకు, మునగకాయలు. **పండ్ల రకాలు :** బొప్పాయి, అత్తి, ఉసిరి, అరటి, నిమ్మ, జామ పండ్లు **సుగంధద్రవ్యాలు :** పసుపు, మెంతులు, వాము, జిలకర, మిరియాలు

ఉద్యాన శాఖ సంపూర్ణ ప్రోత్సాహకం

40 చదరపు మీటర్లలో ఇంటి కప్పుపై కూరగాయలు పెంచేందుకు 50 శాతం రాయితీ ఇస్తుంది. సిల్‌పాలిన్ కవర్స్, పాటింగ్ మిక్సర్, విత్తనాలు, వేప చెక్క, వేప నూనే, పోట్రే, పాలిఫీడ్, సంచులు, పరికరాలు ఇస్తారు. ఒక్కరికి గరిష్ఠంగా రూ. 3 వేలు మించకుండా రాయితీ ఇస్తారు. ● నగర నివాసికి సొంత గృహం ఉండాలి. అద్దె గృహం అయితే ఇంటి యజమానితో అభ్యంతరం లేదని పత్రం ఇవ్వాలి. నీటి వసతి ఉంటే చాలు కూరగాయలు సాగు చేయవచ్చు.

సస్య సంరక్షణ చర్యలు ఇలా



● మొక్కల పెరిగే ఎత్తును బట్టి కుండీలు ఎంపిక చేసుకుని కుండీలో నింపే విధానంలో రెండు భాగాలు ఎర్రమట్టి, ఒక భాగం ఇసుక మరో భాగం సేంద్రి ఎరువుతో నింపాలి. పూత దశకు రావడానికి మే నుంచి సెప్టెంబర్ నెలల్లో పెంచే ఎక వార్షిక కూరగాయలకు ఎరువులను ద్రవణం రూపంలో ఇవ్వాలి. ● తెగుళ్లు ఆశించిన మొక్కల ఆకులను సోకినంత వరకు కత్తిరించి నాశనం చేయాలి. ఎక్కువగా ఉంటే వేప ఆకులు నీటిలో వేడి చేసి ఆ ద్రవాణం మొక్కలకు పిచికారీ చేస్తే సరిపోతుంది.

నిమజ్జనం.. బక్రీదు కలిసిమెలిసి జరుపుకోవాలి





అధికారులు, గణేష్ మహోత్సవ సమితి నాయకులతో సమావేశమైన కలెక్టర్

కర్నూలు సచివాలయం,న్యూస్‌టుడే: వచ్చేనెల 2న గణనాథుల నిమజ్జనం, బక్రీదు పర్వదినాలు రెండూ ఒకే రోజు వచ్చాయని ప్రజలంతా కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకొనేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టరు ఎస్.సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరప్రజల తాగునీటి అవసరాలకు రోజూ 60 క్యూసెక్కులు అవసరమవుతుందని ప్రస్తుతం ఉన్న నీటి లభ్యత 20 రోజులకు సరిపోతుందన్నారు. సుంకేసుల జలాశయంలో 0.1 టీఎంసీ లభ్యత ఉన్న కారణంగా సెప్టెంబరు 1న ఉదయం కేసీ కాల్వకు నీరు విడుదల చేయాలని నీటిపారుదలశాఖ ఎస్ఈ చంద్రశేఖర్‌రావును కలెక్టర్ ఆదేశించారు. వచ్చేనెల 2వ తేదీ ఉదయం నీరు చేరే సమయానికంతా కేసీ కాలువలో నిమజ్జనం ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ హరినాథరెడ్డికి సూచించారు. వినాయక విగ్రహాలను ఎక్కడపడితే అక్కడ నిమజ్జనం చేయకుండా క్రమపద్ధతిలో నిర్వహించేందుకు డీఎస్పీ, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, గణేష్‌మహోత్సవ కేంద్రసమితి ఇద్దరు సభ్యులతో కూడిన కమిటి ఏర్పాటుచేసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, గుర్తించిన ప్రదేశాల్లోనే వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనానికి నీటి లోటు లేకుండా కాల్వలో అడ్డంగా ఇసుక బస్తాలతో కట్టవేయడం లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని నీటిపారుదల శాఖ ఎస్ఈని కోరారు. నిమజ్జనానికి అవసరమైన క్రేన్‌లను ఏర్పాటు తదితర అంశాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డీఓ డి.హుసేన్‌సాహెబ్, డీఎస్పీ రమణమూర్తి, ఆర్అండ్‌బీ ఈఈ జయరామిరెడ్డి, గణేష్ కేంద్ర మహోత్సవ సమితి కార్యాధ్యక్షుడు కిష్టన్న, జిల్లా ప్రధానకార్యదర్శి బాల సుబ్రమణ్యం, కోశాధికారి సందడి సుధాకర్, ఉప ప్రధాన కార్యదర్శి కాళింగ నరసింహవర్మ, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

రుణాల మంజూరుకు వచ్చేనెలలో లబ్ధిదారుల ఎంపిక

● అందరికి ఇళ్ల పథకం కింద పేదలకు రుణాలు ఇచ్చి సాయమందించండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: సంక్షేమశాఖల కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి రాయితీ రుణాలకు లబ్ధిదారుల ఎంపికను అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్వహించాలని కలెక్టరు ఎస్.సత్యనారాయణ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశమందిరములో సంక్షేమశాఖల అధికారులు, బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెలాఖరు వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అనుమతి ఉందన్నారు. వచ్చేనెల 6, 13,20వ తేదీల్లో ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు అధికారులు మండలాల్లో ఎంపీడీఓలతో కలిసి అన్ని సంక్షేమశాఖల కార్పొరేషన్ల రుణాలకు లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు. వచ్చే నెల 7న కెనరా బ్యాంకు, సిండికేట్ బ్యాంకు, 8, 14 తేదీల్లో ఎస్‌బీఐ, 15న ఆంధ్రా బ్యాంకు, ఇతర తేదీల్లో ఇతర బ్యాంకులు లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు. వచ్చేనెల 20వ తేదీనాటికి ఈప్రక్రియ పూర్తి చేయాలన్నారు.



పాల్గొన్న అధికారులు, బ్యాంకర్లు

☛ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అందరికి ఇళ్ల పథకం కింద జిల్లాలో కర్నూలులో వంద ఎకరాల్లో 10 వేల ఇళ్లు, నంద్యాలలో 120 ఎకరాల్లో 13 వేల ఇళ్లను మంజూరు చేశారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న పేదలందరికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.3 లక్షల రాయితీ ఇస్తుందని, కొంత లబ్ధిదారుడి వాటా కాగా, మిగిలింది బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావాలన్నారు. అన్ని బ్యాంకులు పేదల ఇళ్ల నిర్మాణాలకు రుణాలు ఇచ్చి సాయమందించాలన్నారు.

☛ ఖరీఫ్‌లో పంటరుణాల కింద రూ.3297 కోట్ల రుణాలకు గాను ఇప్పటి వరకు రూ.2624 కోట్ల పంటరుణాలు మంజూరు చేశారన్నారు. స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల మంజూరులో జిల్లా రాష్ట్రంలో దిగువస్థానంలో నిలిచిందన్నారు. బ్యాంకు లింకేజి రుణాలపై అన్ని బ్యాంకులతో సమన్వయం చేసి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని ఎల్‌డీఎం మోహన్‌కు సూచించారు. సిండికేట్ బ్యాంకు డీజీఎం సుకుమారయ్య, నాబార్డు ఏజీఎం నగేష్‌కుమార్, ఆంధ్రాబ్యాంకు డీజీఎం, ఏపీజీబి ఆర్ఎం రామసుబ్బారావు, ఎస్‌బీఐ ఆర్ఎం రమేష్ తదితర బ్యాంకుల అధికారులు, వ్యవసాయశాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పీడీ రామకృష్ణ, సంక్షేమశాఖల కార్పొరేషన్ల ఈడీలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో డి.హుస్సేన్ సాహెబ్

శాంతియుతంగా పండగను జరుపుకోండి

☛ ఒకేరోజు బక్రీద్, వినాయక నిమజ్జనం

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే: కర్నూలు రెవెన్యూ విభాగపు కార్యాలయంలో జిల్లా, డివిజన్ ఉన్నతాధికారులతో ఆర్డీవో డి.హుసేన్ సాహెబ్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రోజు వినాయక నిమజ్జం, బక్రీద్ పండగ ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వీటి పర్యవేక్షణ కోసం 10 మంది అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. ముస్లింలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పరస్పరంగా అధికారులకు సహకరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ, పోలీస్, విద్యుత్, అగ్ని, పురపాలక శాఖ, ఆరోగ్య శాఖ అధికారులు విధి నిర్వహణలో ఉండి శాంతియుతంగా పండగలను పూర్తి చేయాలన్నారు. రెండు రోజుల ముందే మద్యం దుకాణాలను బంద్ చేయించాలని అబ్కారీ శాఖకు చెప్పామన్నారు. ఎవరైన మద్యం సేవిస్తే అటువంటి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసు వారికి సూచించినట్లు చెప్పారు. రెండు పండగలు ఒకే రోజు ఉండటంతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహసీల్దార్లు, ఉప తహసీల్దార్లు, ఎంఆర్ఐలు, వీఆర్‌వోలు, రెవెన్యూ విభాగపు కార్యాలయం పరిపాలనా అధికారి నిత్యానంద రాజు, సీనియర్ సహాయకులు సహారా బాను, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లాకు ఆరుగురు ఉపతహసీల్దార్ల కేటాయింపు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: గ్రూప్-1 ద్వారా ఎంపికయిన వారిలో ఆరుగురు ఉపతహసీల్దార్లను ప్రభుత్వం జిల్లాకు కేటాయించింది. వారు ఏడాది పాటు జిల్లాలో శిక్షణ పొందనున్నారు. ఆతర్వాత జిల్లాలోనే వారికి ఉపతహసీల్దార్లుగా పోస్టింగ్ ఇవ్వనున్నారు.

కార్మిక చట్టాలు అమలు చేయాలి

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: బీడీ కార్మికుల చట్టాలను అమలు చేయాలని బీడీ, సిగార్ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చైతన్య డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఇక్బాల్ హుసేన్ అధ్యక్షతన బుధవారం నగరంలో నిర్వహించిన సంఘం నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్ని మాట్లాడారు. బీడి కార్మికులకున్న సమస్యలు ఏ కార్మికులకు లేవని ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిచేస్తే వంద రూపాయలు రాని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఆకు, పొగాకు, తక్కువ ఇచ్చి వెయ్యి బీడీలు చుట్టాలని సంస్థల యాజమాన్యాలు ఇష్టానుసారంగా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారన్నారు. చుట్టిన బీడీలను జుల్మాన్ పేరుతో పది శాతం ఉచితంగా తీసుకుంటారన్నారు. యాజమాన్యాలు, కార్మిక శాఖ అధికారుల సమక్షంలో జరిగిన ఒప్పందాలు అమలు కావడం లేదన్నారు. కార్మికశాఖ అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని పలుమార్లు కోరినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బీడీ సంస్థలపై తనిఖీలు నిర్వహించి న్యాయం చేయాలని లేకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్‌దేశాయ్, రాముడు, మసూంబాషా, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చైతన్య

పెళ్లైన మూడు నెలలకే.. ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : పెళ్లై మూడు నెలలైంది. బుధవారమే వేరు కాపురం పెట్టారు. అంతలోనే ఏమైందో ఏమో.. ఓ యువతి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన ఆదోని పట్టణంలో జరిగింది. ఆస్పరి మండలం జొహరాపురం గ్రామానికి చెందిన సంజీవయ్య, నారాయణమ్మ దంపతుల కుమార్తె దస్తగిరమ్మ (20)ను అదే గ్రామానికి చెందిన వీరప్ప, సుజాతమ్మ కుమారుడు మురళికి ఇచ్చి మూడు నెలల కిందట పెళ్లి చేశారు. అతను ఆదోని పట్టణంలోని ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నారు. నూతన వధువరులకు వేరే కాపురం పెట్టాలని పెద్దలు నిర్ణయించి తిరుమలనగర్‌లోని ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. బుధవారం ఉదయం ఆ ఇంట్లో భార్యాభర్తలు చేరారు. కాగా.. బయటకు వెళ్లిన మురళి సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి దస్తగిరమ్మ ఉరేసుకుని వేలాడుతుండడాన్ని గమనించిన వెంటనే ఆటోలో చికిత్స నిమిత్తం ప్రాంతీయ ఆస్పత్రికి తీసుకొచ్చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధరించారు. ఈ విషయమై మూడో పట్టణ సీఐ చంద్రశేఖర్‌ను సంప్రదించగా ఆమె మృతికి కారణాలు తెలియాల్సి ఉందన్నారు. మృతురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



మృతి చెందిన దస్తగిరమ్మ

అప్పుల బాధతో రైతు బలవన్మరణం

కె.మార్కాపురం (గూడూరు), న్యూస్‌టుడే: కల్లూరు మండలం కె.నాగులాపురం ఠాణా పరిధిలో ఉన్న కె.మార్కాపురం గ్రామానికి చెందిన జొన్నగిరి పాపిరెడ్డి (32) అనే రైతు అప్పుల బాధతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై మల్లికార్జున బుధవారం తెలిపారు. తనకున్న 1.50 ఎకారలో రూ.4 లక్షలు పెట్టుబడి పెట్టి పత్తిపంటను సాగు చేశాడన్నారు. పెట్టుబడిని రుణదాతల నుంచి అప్పు చేశాడన్నారు. సరైన పంట రాకపోవడం, ఖరులు పెరగడంతో పాటు రుణదాతలు ఒత్తిడి చేయడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఊరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడికి భార్య, నాలుగేళ్ల కుమార్తె ఉన్నట్లు చెప్పారు. మృతి భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.



మృతుడు పాపిరెడ్డి

భూసంరక్షణ విభాగం ఉపసంచాలకులుగా వి.రాముునాయక్

☛ మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్‌గా ఏ.రవిశంకర్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: వ్యవసాయశాఖలో సహాయసంచాలకులు (ఏడీఏ)గా పనిచేస్తున్న వి.రామునాయక్‌కు 2016-17వ సంవత్సర ప్యానెల్ కింద డిప్యూటీ డైరక్టర్‌గా పదోన్నతి లభించింది. పదోన్నతితోపాటు జిల్లాలోని భూసంరక్షణ విభాగం డిప్యూటీ డైరక్టర్‌గా నియమించారు. ఈ మేరకు వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి బి.రాజశేఖర్ బుధవారం జీఓ 72ను బుధవారం విడుదల చేశారు. ప్రస్తుతం ఆయన ఇన్‌ఛార్జ్ డీడీగా పనిచేస్తున్నారు.

☛ రాష్ట్రంలో వ్యవసాయశాఖలో ఏడీఏలుగా పనిచేస్తూ డిప్యూటీ డైరక్టర్లుగా పదోన్నతి పొందిన వారిలో ఏ.రవిశంకర్‌ను జిల్లాకు కేటాయించారు. ఈయనను మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్‌గా నియమిస్తూ వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి బి.రాజశేఖర్ జీఓ 72ను విడుదల చేశారు.

ఉప ఎన్నికలో సీజ్ చేసిన నగుదులో రూ.5.40 లక్షలు విడుదల

కర్నూలు సచివాలయం,న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికలో సీజ్ చేసిన నగదుకు తగిన ఆధారాలు చూపడంతో ముగ్గురికి రూ.5.40 లక్షలు విడుదల చేశారు. జయనరేంద్రకుమార్‌రెడ్డికి రూ.1.40 లక్షలు, బండి సుబ్బారావుకు రూ.3 లక్షలు, నారాయణరావుకు రూ.1 లక్ష త్రిసభ్యకమిటి సభ్యులు జడ్పీ సీఈఓ బీఆర్ ఈశ్వర్, ఖజానశాఖ డీడీ పార్వతి, స్టేట్ ఆడిట్ జిల్లా ఆడిట్ అధికారిణి శ్యామలజ్యోతిలు తగిన ఆధారాలను నిర్దారించిన తర్వాత ఆముగ్గురికి సీజ్ చేసిన నగుదు విడుదలకు అనుమతులు జారీచేశారు.

నేటితో మినుముల కొనుగోళ్లు నిలుపుదల

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే : మద్దతు ధరతో రైతుల నుంచి మినుములు కొనుగోలు చేసే ప్రక్రియ నేటితో ముగియనుంది. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు (టెక్కె)లో మినుముల కొనుగోలు కేంద్రాన్ని జులై చివరి వారంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మార్కెట్ ధర తక్కువగా ఉండడంతో క్వింటాలుకు రూ.5 వేల ప్రకారంగా మార్క్‌ఫెడ్ అధికారులు కొనుగోలు చేశారు. ఇంత వరకు 565 మంది రైతుల నుంచి 13 వేల క్వింటాళ్ల కొనుగోలు చేసినట్లు కేంద్రం అధికారి నాగరాజు బుధవారం తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మినుము కొనుగోళ్లను గురువారంతో నిలిపివేస్తున్నట్లు ఆయన వివరించారు.

ప్రభుత్వ ప్రోత్సాహం..

- రాయితీపై విత్తనం నుంచి పరికరాలు, యంత్రాలు
- సద్వినియోగం చేసుకుంటే రైతుకు లాభం
- ప్రస్తుత వర్షాలు సాగుకు అనుకూలం

ఉద్యాన ఉత్సాహం



ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో రైతులు దశాబ్దాలుగా సంప్రదాయ పంటలు సాగు చేసి రాబడి లేక నష్టాల పాలవుతున్నారు. వీరిని ఉద్యాన పంటలు సాగు వైపు మళ్లించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు అందజేస్తోంది. ముఖ్యంగా పశ్చిమ ప్రాంతం ఉద్యాన పంటలకు అనువైనది. ప్రస్తుతం మంచి వర్షాలు కూడా పడడం వీటి సాగుకు ఎంతో కలిసి వచ్చే అంశం. చిన్న సన్నకారు రైతులు వీటిని సద్వినియోగం చేసుకుంటే మంచి దిగుబడులు సాధించి లాభాలు పొందవచ్చు.

పండ్ల తోటలకు 40శాతం రాయితీ

బోరు బావులు, డ్రిప్ సదుపాయం గల చిన్న సన్నకారు రైతులకు అరటి, బొప్పాయి, దానిమ్మ, మామిడి, చీని, బత్తాయి, జామ మొదలగు పండ్ల తోటలకు ప్రభుత్వం హెక్టారుకు అయ్యే ఖర్చులో 40శాతం రాయితీ ఇస్తోంది. అరటి, బొప్పాయి రైతుకు ఒక హెక్టారుకు, మామిడి, చీని, బత్తాయి, జామ రైతులకు రెండు హెక్టార్ల వరకు రాయితీ అందజేస్తోంది.

పూల తోటలకు హెక్టారుకు రూ.16వేలు

ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు కనకాంబరం, బంతి, చామంతి, మల్లి, లిల్లీ, మొదలగు పూల తోటల పెంపకంపై హెక్టారుకు ప్రభుత్వం రూ.16వేలు రాయితీ అందజేస్తోంది. ఐదు ఎకరాలకు పైగా ఉన్న రైతులకు హెక్టారుకు రూ.10వేలు రాయితీ పొందవచ్చు. వీరికి రెండు హెక్టార్ల వరకు రాయితీ ఇస్తోంది.

హైబ్రీడ్ కూరగాయలకు హెక్టారుకు రూ.20వేలు

టమోటా, వంకాయ, కాకర, బీర, బెండ వంటి హైబ్రీడ్ కూరగాయలు సాగు చేసే రైతులకు హెక్టారుకు రూ.20వేలు రాయితీ లభిస్తోంది. రెండు హెక్టార్ల వరకు రాయితీ పొందవచ్చు.

సమగ్ర సస్య రక్షణ (ఐపీఎం)

మిరపలో రసాయన ఎరువులు, పురుగుమందులు తగ్గించి వేప నూనె, ట్రైకోడెర్మా విరిడీ, పసుపు, నీలం రంగు జిగురు అట్టలు, ఫిరమోనే ఎరలు వంటి వాటితో సస్య రక్షణ చేసుకునే రైతులకు హెక్టారుకు రూ.5వేలు రాయితీ అందజేస్తుంది. ప్రతి రైతు ఒక హెక్టారు వరకు రాయితీ పొందవచ్చు.

నీటి కుంటకు రూ.75 వేలు

పండ్ల తోటలు, ఉద్యాన పంటలు పండించే రైతులకు బోరు సదుపాయం ఉంటే నీటి కుంటను 20 మీటర్ల పొడవు, వెడల్పు మూడు మీటర్లు లోతులో నిర్మించుకొని కుంటకు 500 మైక్రాన్స్ మందం గల ప్లాస్టిక్ కవరుతో కప్పాలి, ఇందుకుగాను రూ.1.50 లక్షలు ఖర్చు వస్తే ప్రభుత్వం 50శాతం రాయితీ అందజేస్తుంది.

ఉల్లి నిల్వ గోదాముకు రూ.87,500 రాయితీ

ఉల్లి పంటను మూడు నెలల వరకు గోదాములో నిల్వ చేసుకోవచ్చు. ధర పడిపోయినపుడు రైతులకు ఈ ఇది ఉపయోగపడుతుంది. దీని నిర్మాణానికి రూ.1.75లక్షలు అవుతోంది. ఇందులో ప్రభుత్వం రూ.87,500లు రాయితీ ఇస్తోంది.

ప్యాక్‌హౌస్‌కు రూ.2లక్షల రాయితీ

పండ్ల తోటలు ఉన్న రైతులు వచ్చిన పంటను గ్రేడింగ్, క్లీనింగ్ చేసుకోవచ్చు. ప్యాక్ హౌస్ నిర్మాణానికి రూ.4లక్షలు ఖర్చు అయితే ఇందులో రూ.2లక్షలు ప్రభుత్వం రాయితీ ఇస్తోంది.



రాయితీపై యంత్రాలు

ఐదు ఎకరాల లోపు భూమి గల ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50శాతం రాయితీపై థైవాన్ స్ప్రేయర్లు పొందవచ్చు. అలాగే ఉల్లి విత్తనం నాటే యంత్రం 40 శాతం రాయితీపై పొందవచ్చు. దీని వల్ల నారు వేసుకోకుండా నేరుగా విత్తనం వేసుకోవచ్చు. రైతుకు సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వీటితో పాటు పంటలో కలుపు తీసే యంత్రాలు, చిన్న ట్రాక్టర్లు, ఉల్లి నారు నాట్లు వేసే యంత్రం సబ్సిడీపై పంపిణీ చేస్తారు. పంట కోత అనంతరం ఆరబెట్టుకునేందుకు టార్పాలిన్లు 50శాతం రాయితీపై అందజేస్తుంది.

పందిర్లపై కూరగాయల సాగుకు..

తీగజాతి కూరగాయలైన కాకర, బీర, సొరకాయ, దొండకాయ మొదలగు పంటలను పందిర్లపై సాగు చేయడం వల్ల అధిక దిగుబడితో పాటు నాణ్యమైన దిగుబడి చేతికందుతుంది. పంటకాలం పెరుగుతుంది. ఇందుకు రైతుకు హెక్టారు వరకు పరిమితం. రాయితీ లక్ష రూపాయలు అందజేస్తుంది.

ట్రెల్లీస్

టమోటా, జెర్కిన్స్, చిక్కుడు వంటి పంటలు కర్ర, తాడు ఊతం ఇచ్చి సాగు చేస్తారు. దీని వలన దిగుబడి పెరగడంతో పాటు కాయ నాణ్యతగా కలిగి మంచి ధర లభిస్తుంది. దీనికి హెక్టారుకు రూ.18,750లు రాయితీ అందజేస్తారు. రెండు హెక్టార్లకు రాయితీ పొందవచ్చు.

కూరగాయల మినీ కిట్లు



పొలంలో బోర్ల వద్ద, పెరటిలో కూరగాయలు సాగు చేసుకోవడం వల్ల ఇంటికి కావాల్సిన కూరగాయలు రసాయన మందుల రహితంగా పండించుకోవచ్చు. 50 శాతం రాయితీపై ఒక బాక్సును 50 శాతం రాయితీపై విత్తనాలు అందజేస్తారు. ఇందులో 5 నుంచి 8 రకాల కూరగాయల విత్తనాలు ఉంటాయి.

పాలీహౌస్, షేడ్‌నెట్‌లకు 50శాతం రాయితీ

అధిక విలువ కలిగి బయట వాతావరణంలో పండని పూలు పంటలైన జెర్బరా, కార్నెషన్, చామంతితో పాటు కూరగాయ పంటయైన క్యాప్సికం వంటివి ఇందులో పండించ వచ్చు. అధిక ధర గల విత్తనాల నార్లు ఇందులో పెంచుకోవచ్చు. ఇందుకు గాను ప్రభుత్వం 50 శాతం రాయితీ అందజేస్తోంది.

టమోటా ట్రేలు



టమోటా పంటను మార్కెట్‌కు తరలించేందుకు ప్లాస్టిక్ పెట్టెలు బాగా ఉపయోగపడుతాయి. వీటితో రవాణాలో టమోటాలు పాడవకుండా ఉంటాయి. దీని వల్ల రైతుకు మంచి ధర లభిస్తుంది. 50శాతం రాయితీపై ప్లాస్టిక్ పెట్టెలు ఒక రైతుకు 50 పెట్టెలు అందజేస్తారు.



ట్రెల్లీస్ పద్ధతిలో కూరగాయల సాగు

రైతు ఉత్పత్తిదారుల సంఘాలు

ఒకే రకం పంట (ఉల్లి, కూరగాయలు, మిరప) పండించే చిన్న సన్నకారు రైతులు 50 నుంచి 500 మంది వరకు సంఘంగా ఏర్పడితే వారికి మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నారు. ఈ సంఘానికి 75 శాతం రాయితీ ఇవ్వబడుతుంది. రైతు పండించే పంటకు తగిన ధర లభించడంతో పాటు దళారి వ్యవస్థ రద్దయ్యే అవకాశం ఉంటుంది.

రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి

-మంగమ్మ, ఉద్యాన అధికారి, ఎమ్మిగనూరు



పండ్లు, కూరగాయల సాగు చేసే రైతులకు ఉద్యాన శాఖ తరపున ప్రభుత్వం పలు రాయితీలు అందజేస్తుంది. వాటిని రైతులు సద్వినియోగం చేసుకొని మంచి దిగుబడులు సాధించవచ్చు. బోరు, డ్రిప్ కలిగి ఉద్యాన పంటలు వేసే రైతులు తమను సంప్రదిస్తే రాయితీలు ఎలా పొందవచ్చు వివరిస్తాం.

పీహెచ్‌సీ సీహెచ్‌సీల్లో వైద్యపరీక్షలు

సక్రమంగా జరగడం లేదు

వైద్య సంచాలకులు అరుణ్‌కుమార్

కర్నూలు వైద్యాలయం న్యూస్‌టుడే: జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో మెడాల్ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు సక్రమంగా చేయడం లేదని దీనివల్ల రోగులు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర వైద్య శాఖ సంచాలకులు డాక్టర్ అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. ల్యాబ్ అసిస్టెంట్ ఉదయం తీసుకొన్న నమూనాల నివేదికను సాయంత్రం, సాయంత్రం సేకరించిన నమూనా నివేదికలు మర్నాడు ఉదయమే ఇవ్వాల్సి ఉండగా ఇలా జరగడం లేదని ఆయన అన్నారు. దీనివలన రోగులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతున్నారని నివేదికలు ఎప్పటికప్పుడు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పీహెచ్‌సీ, సీహెచ్‌సీ వైద్యులో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటి దగ్గర ప్రసవాలు జరుగుతున్నాయని ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా చూడాలని సూచించారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ 70 శాతమే వినియోగించుకొంటున్నారని దీని వలన చాలా మంది ప్రసవించిన తర్వాత ఆటోల్లో ఇళ్లకు వెళుతున్నారని 100 శాతం సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంఆర్ వ్యాక్సిన్ 100 శాతం వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమాశంలో డీఐఓ వెంకటరమణ, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త రామకృష్ణ, పీఓడీటీటీ సరస్వతిదేవి, డిప్యూటీ డెమో ఎర్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న వైద్య సంచాలకులు అరుణ్‌కుమార్

సెప్టెంబరు 1న ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యవిజ్ఞాన సదస్సు

కర్నూలు వైద్యాలయం న్యూస్‌టుడే: ఐఎంఏ ఆధ్వర్యంలో కిమ్స్ సహకారంతో సెప్టెంబరు 1న సస్య ప్రైడ్ హోటల్ వైద్యవిజ్ఞాన సదస్సు జరుగుతుందని ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మల్లికార్జున్ తెలిపారు. ఈ సదస్సులో మూత్రపిండాల జబ్బుల గురించి డాక్టర్ దివాకర్‌నాయుడు, మూత్రాశయం జబ్బుల గురించి డాక్టర్ ఫ్రాన్సిస్ ప్రసంగిస్తారని ముఖ్య అతిథిగా ఐఎంఏ జాతీయ నాయకులు డాక్టర్ అప్పారావు పాల్గొంటారని తెలిపారు .

భూగర్భ మురుగు వ్యవస్థకు నిధులు

రూ. 42.54 కోట్లు మంజూరు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో అంతర్గత భూగర్భ మురుగు వ్యవస్థకు ప్రభుత్వం రూ. 42.54 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 13 నియోజకవర్గాల పరిధిలో 170.30 కి.మీ పొడవున డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు నిధులు విడుదలయ్యాయి. వీటిలో 70 శాతం ఉపాధి హామీ పథకం, 10 శాతం పంచాయతీ, 20 శాతం నిధులు ప్రభుత్వం వినియోగించాల్సి ఉంటుంది. ఈమేరకు పంచాయతీరాజ్ కార్యదర్శి జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు.

ప్రతిభ

Tips to tap good score...

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

Junior Inter STUDY PLAN

Zoology

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium.*
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate more on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria.*
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. ***Periplaneta americana*** **(Cockroach)**

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

Send your feedback to
pratibhadesk@eenadu.net

For Tenth, Intermediate Study material please visit...
www.eenadupratibha.net

ఉద్యోగాలు Jobs

రైట్స్ లిమిటెడ్

గుడ్‌గావ్‌లోని రైట్స్ లిమిటెడ్ కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: ఇంజినీర్: మెకానికల్ - 8, ఎలక్ట్రికల్ - 13.

అర్హత: మెకానికల్/ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో ప్రథమశ్రేణి మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 31 సంవత్సరాలకు మించకూడదు.

చివరి తేదీ: **21 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.rites.com**

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.
బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.
సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.
డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.
ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.
ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.
జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.
హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.
ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ ఛార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండుసార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రతిభ

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ


రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాల్, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాలాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.
బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.
సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.
డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.
బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.
సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.
డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.
ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు


భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.
ii) దిగుమతుల సరళీకరణ.
iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.


ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పూర్వగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.

హాయ్! బుజ్జీ!!

జీవితం అంటేనే
పోరాటం, అది ఎప్పుడూ
ధర్మం వైపునే ఉండాలి
– గౌతమ బుద్ధుడు



వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకెనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?



పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ **ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?**

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ **మరి పేరేంటీ? ఊరేంటీ?**

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

■ **అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?**

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు. ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌ల్లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ **ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?**

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ **మరి మనం చూడలేమా?**

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!

బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

- డి. శ్రీలత, హైదరాబాద్

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!


- మా.శ్రీ. రాజు, పాల్వంచ

చిలిపి ప్రశ్న


తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?

- ఆర్. శ్యామల, హైదరాబాద్

కవలలేరి?



దారేది?



సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.


2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2

రాయగలరా?

ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

ఆధారాలు:
1. హంస 2. కోతి 3. ఎలుక 4. పాము 5. గుడ్లగూబ 6. గాడిద

హరికేన్, తుపాన్‌ల మధ్య తేడాలేంటి?



జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరిత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: **రాయగలరా:** 1.Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey దాగిన పదం: Season **కవలలేరి:** a, c **చిలిపిప్రశ్న:** అసలు కోడి పుంజు గుడ్డే పెట్టదుగా!

సుడోకు:

2	5	1	4	3	9	7	8	6
8	4	6	1	5	7	9	2	3
9	7	3	8	6	2	4	5	1
4	2	9	7	8	1	6	3	5
3	1	8	5	9	6	2	4	7
5	6	7	2	4	3	1	9	8
7	8	4	6	2	5	3	1	9
6	9	2	3	1	8	5	7	4
1	3	5	9	7	4	8	6	2

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమఘుమలు 'వంకాయ బజ్జీ కూర', మీచేతి వంట 'పెసల పులావ్', 'మేథి క్యారెట్ ఫ్రై', జస్ట్ ఎ మినిట్ 'బేసిన్ బర్ఫీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా.7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30).
★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **మిస్ 420** (అశ్విని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: **రాధా కల్యాణం** (రాధిక, చంద్రమోహన్), **మధ్యాహ్నం:** 1-00: మాట్నీ: **పోకిరి రాజా** (వెంకటేశ్, రోజా), **సాయంత్రం:** 4-00: ఈవినింగ్ షో: **ఖబడ్దార్** (సాయికుమార్, భావన), **రాత్రి:** 7-00: ఫస్ట్ షో: **బుద్ధిమంతుడు** (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, **ఉ.10.00:** పిండివంటలు, ప్రసాదాలు – చిట్టి చెగోడీలు & పులిహోర, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – స్వీట్ పన్నీర్ బుర్జీ, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ)** – డైజిస్టివ్ డ్రింక్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - గన్ పౌడర్ & ఇడ్లీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – రామ్ లడ్డూ, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ప్రాన్స్ అండ్ బేబికార్న్ కట్‌లెట్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్డ్ క్యూసైన్)** – లాంబ్ స్కివర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, **మ.1.30, రా.10.00: చటపట (అత్తమ్మ రుచుల స్పెషల్)** - చికెన్ మిర్చి బజ్జీ, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – పెరటి రుచులు, **మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – కోల్హాపూరి పన్నీర్, **మ.2.30: చోటా షెఫ్** – చికెన్ చీజ్, **మ.5.15: స్నాక్స్** - పన్నీర్ చీజ్ తవ రోటీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

(SVBC) **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

(భక్తి TV) **ఉదయం:** 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా:, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

(జీ తెలుగు) **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

(మా) **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: **రాజా రాణి, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: **అందరివాడు, సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

(జెమిని) **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ **గోదావరి మొగుడు, మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: **వీడే, సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: **జేమ్స్‌బాండ్.**

కంది సాగులో మెలకువలు

కందిని రబీలో కూడా సాగు చేయవచ్చని అనంతపురం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్‌కుమార్ తెలిపారు. పత్తి, మిరప, పొగాకుతో పాటు ప్రత్యామ్నాయ పంటలైన పెసర, మినుము, సోయాచిక్కుడు, వేరుసెనగ వంటి పంటల్లో మిశ్రమ పంటగా సాగు చేయవచ్చు. రబీలో సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో ఏక పంటగా లేదా సహ పంటగా విత్తుకోవచ్చు. రబీలో చీడపీడల బెడద తక్కువ. 5-6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. చౌడునేలలు, నీటి ముంపునకు గురయ్యే నేలలు పనికిరావు.

ఎరువులు: చివరి దుక్కిలో ఎకరాకు 2 టన్నుల పశువుల ఎరువు వేయాలి. ఖరీఫ్‌లో 8 కిలోలు, రబీలో 16 కిలోల చొప్పున నత్రజనిని అందించాలి. ఈ రెండు కాలాల్లోను 20 కిలోల చొప్పున భాస్వరం వేసుకోవాలి. అంతరపంటగా విత్తినప్పుడు, ఆయా పైరును బట్టి వేసే ఎరువు మోతాదు మారుతుంది. ప్రధాన పైరుకు అంతర పంటకు వేరువేరుగా ఎరువులు వేయాలి.

నీటి యాజమాన్యం: ఈశాన్య రుతుపవనాల ప్రభావం లేని ప్రాంతాల్లో రబీ కందికి 2 తేలికపాటి తడులు ఇవ్వాలి. ఈ తడులు మొగ్గ రాబోయే ముందు ఒకసారి, కాయదశలో మరోసారి ఇవ్వాలి.

కలుపు నివారణ: పెండిమిథాలిన్(30 శాతం) ఎకరాకు 1.0-1.5 లీటర్లు లేక అలాక్లోర్(50 శాతం) ఎకరాకు లీటరు చొప్పున విత్తిన వెంటనే గాని మరుసటి రోజు కాని పిచికారి చేయాలి. విత్తిన 30, 60 రోజులప్పుడు గుంటకతో గాని, గొర్రుతో కాని అంతరకృషి చేయాలి.



ఆకుచుట్టు పురుగు ఆశించిన మొక్క

సస్యరక్షణ: కంది పెరిగే దశలో ఆకుచుట్టు పురుగు ఆశిస్తుంది. ఆకులను, పూతను చుట్టగా చుట్టుకుని లోపల ఉండి గీరి తింటాయి. దీని ఉధృతి ఎక్కువగా ఉంటే, 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్‌ఫాస్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

కాయతొలుచు పురుగు: ఈ పురుగు పూత, పిందె దశల్లో కాయలకు రంధ్రాలు చేసి గింజలను తింటూ ఒక కాయ నుంచి మరో కాయను ఆశిస్తుంది. దీని నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు తప్పక పాటించాలి.

మరుకా మచ్చల పురుగు: దీని నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి మందులను మార్చుతూ వారానికొకసారి పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు పూర్తిగా కాని మొక్కలో కొంతభాగం గాని ఎండిపోతాయి. ఎండిన మొక్కలను పీకి కాండం మొదలు భాగం చీల్చి పరిశీలిస్తే గోధుమ వర్ణపు చారలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు ఎలాంటి మందులు లేనందున, పొగాకు లేదా జొన్నతో పంట మార్పిడి చేసుకోవాలి.

వెర్రితెగులు: ఈ తెగులు నల్లి ద్వారా వ్యాపిస్తుంది. నల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకపు పొడి కలిపి వారినికొకసారి చొప్పున రెండు దఫాలుగా పిచికారి చేయాలి.

మాక్రోఫోమినా తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు ఎండిపోతాయి. ఈ పంటను ఎక్కువ కాలం ఒకే పొలంలో వేయకుండా పంటమార్పిడి చేయాలి.

– న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం)

వరిలో జింకు లోపం

వివిధ ప్రాంతాల్లో సాగుచేస్తున్న పైర్లలో ప్రస్తుతం జింకు ధాతు లోపం కనపడుతోంది. రాష్ట్రంలో దాదాపు 65-70 శాతం నేలల్లో జింకులోపం ఉన్నట్లు మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు తెలిపారు. నల్లరేగడి నేలలు, క్షారభూములు, సున్నం అధికంగా ఉన్ననేలలు, మురుగునీరు నిల్వఉండే భూములు, వరుసగా వరిపంట సాగుచేసే నేలల్లో జింకు లోపాలు ఉంటాయన్నారు. ఈ లోపాన్ని సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

లక్షణాలు: జింకులోపం ఉన్న వరిలో పైనుంచి 3 లేదా 4 ఆకులో స్పష్టంగా కనిపిస్తుంది. మధ్యఈనె ఆకుపచ్చ రంగును కోల్పోయి పసుపు వర్ణంగా మారి ఆకు చివర్లు మామూలు ఆకుపచ్చ రంగులోనే ఉంటాయి. ఒకోసారి ఈ లక్షణాలు నాటిన 2-4 వారాల మధ్య కనిపిస్తాయి. ఆకు చివర్లలో మధ్య ఈనెకు ఇరుపక్కల తుప్పు లేక ముదురు ఇటుక రంగులాంటి చిన్న మచ్చలు కనిపించవచ్చు. ఈ మచ్చలన్నీ కలిసిపోయి ఆకంతా వ్యాపించవచ్చు. ఈ లక్షణం దుబ్బుల మొదళ్లలోని ముదురు ఆకులమీద సాధారణంగా కనిపిస్తుంది. మురుగునీరు పారుదల లేని భూముల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. జింకులోపం ఉన్న ఆకులు చిన్నవిగా, నూలు కండెల ఆకారం కలిగి పెళుసుగా ఉండి, వంచగానే శబ్దంచేస్తూ విరిగిపోతాయి.

నివారణ: ప్రతి మూడు పైర్లకు ఎకరానికి 20 కిలోల జింకు సల్ఫేటును నాటేముందు వేసి జింకులోపాన్ని నివారించవచ్చు. చవుడు భూముల్లో ఎకరానికి 40 కిలోల జింకు సల్ఫేటు వేయాలి. జింకు లోపం పైరుమీద గమనించగానే 2 గ్రా. జింకు సల్ఫేట్‌ను లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు, మూడుసార్లు పిచికారీ చేయాలి.

– న్యూస్‌టుడే, గొడుగుపేట









గణేశా.. చూస్తావా ఇటుకేసి!

కర్నూలులో వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేపట్టారు. కేసీ కాలువలో నీరు లేక మురుగు కాలువను తలపిస్తోంది. కనీసం విగ్రహాలు మునిగే పరిస్థితి కూడా లేదు. నగరవాసులను తాగునీటి సమస్యా వేధిసోంది. అటు గణనాథుడు నిమజ్జనం, ఇటు జనం కష్టాలు తీరాలంటే సుంకేసుల నీరు వదిలితేనే సాధ్యమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

- ఈనాడు,కర్నూలు



అలరారే వర్ణాలు.. హరివిల్లు సోయగాలు

నంద్యాలలోని కుందూ నది వారధిని స్థానిక రజకులు చీరలు ఆరబెట్టడానికి ఇలా చక్కగా వినియోగించుకుంటున్నారు. పంచవన్నెల కోకలు ఇంద్రధనస్సులా చూపరుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

-న్యూస్‌టుడే, నంద్యాల



అమ్మవారికి చీర.. సారె

హైదరాబాద్‌కు చెందిన వారణాశి రామ్మోహనరావు దంపతులు మహానంది లోని కామేశ్వరీ అమ్మవారికి దసరా నవరాత్రి ఉత్సవాలకు గాను ముందస్తుగా అందజేస్తున్న చీర-సారె. ఏటా ఈ దంపతులు ఇక్కడ ఇలా వీటిని ఇవ్వడం ఆనవాయితీ.

-న్యూస్‌టుడే, మహానంది



ప్లకార్డులతో విద్యార్థులు




శాంతిర్యాలీలో కలెక్టర్, ఎస్పీ సభ్యులు

మతాలు వేరైనా.. మనమంతా ఒక్కటే

■ సెప్టెంబర్ 2న మతసామరస్యాన్ని చాటాలని కలెక్టర్, ఎస్పీ పిలుపు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు ప్రజలు మతసామరస్యానికి ప్రతీక అని, సెప్టెంబర్ 2న వినాయక నిమజ్జనం, బక్రీద్ పండగలు ఐకమత్యంగా జరుపుకొని మరోసారి మతసామరస్యాన్ని చాటి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుదామని కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపీనాథ్‌జెట్టిలు పేర్కొన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జెమ్మిచెట్టు నుంచి అన్ని వర్గాల ప్రజలతో కలిసి నిర్వహించిన శాంతి ర్యాలీకి కలెక్టర్, ఎస్పీలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. పావురాలు, బెలూన్లలను ఎగురవేసి ర్యాలీని ప్రారంభించారు. పూలబజార్, పెద్దమార్కెట్, అందరితో కలిసి కాలినడకన పాతబస్టాండు తెలుగుతల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పండగను ఐకమత్యంగా జరుపుకొంటూ ప్రజలంతా సోదరభావంతో మెలగాలని కోరారు. ఎస్పీ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం, బక్రీద్ పర్వదినాలను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ర్యాలీలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అదనపు ఎస్పీలు షేక్‌షావలి, వెంకటేష్, డీఎస్పీ రమణమూర్తి, సీఐలు, గణేష్ మహోత్సవ కమిటీ సభ్యులు సందడి సుధాకర్, కాళంగి నర్సింహవర్మ, పాతబస్తీ పెద్దలు మాజీ కార్పొరేటర్ శేషయాదవ్, విఠల్‌శెట్టి, అబ్దుల్‌షుకూర్, షఫీపాషా సాహెబ్, పర్వేజ్, షాన్‌వాజ్, యూనూస్, జావెద్, పాతబస్తీ యువకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



తుంగభద్రకు పెరుగుతున్న ప్రవాహం

కర్ణాటక ఎగువ ప్రాంతాల్లో కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తుంగభద్ర జలాశయానికి నీటి ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. సోమవారం నుంచి ప్రవాహం ఆశాజనకంగా ఉంది. మూడు రోజుల క్రితం వరకు ఏడు వేల క్యూసెక్కులు దాటని ఇన్‌ఫ్లో, మంగళవారం 17వేల క్యూసెక్కులు రాగా, బుధవారం 23,438 క్యూసెక్కులకు చేరింది. జలాశయ సామర్థ్యం 100 టీఎంసీలు కాగా ప్రస్తుతం 63.67 టీఎంసీల నిల్వ ఉంది. ఎగువ ప్రాంతంలో వర్షాలు, ప్రవాహం ఇలాగే కొనసాగితే 15 నుంచి 20 రోజుల్లో జలాశయంలో పూర్తిస్థాయి నీటి నిల్వ చేరే అవకాశం ఉంది. దీంతో రైతులకు ఖరీఫ్ సాగుపై ఆశలు చిగురిస్తున్నాయి.

- న్యూస్‌టుడే,కౌతాళం

వచ్చేనెల 5న జిల్లాస్థాయి వ్యాసరచన పోటీ

కర్నూలు సచివాలయం: స్వచ్ఛ సంకల్ప స్వేచ్ఛా సిద్ధి కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువకేంద్ర, జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సహకారంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబరు 5న జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువకేంద్ర అధికారి టి. నరసింహులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుభ్రత కోసం నేను ఏమి చేయగలను? అనే అంశంపై 5న జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 3.30 వరకు 250 పదాలకు మించకుండా తెలుగు, ఇంగ్లీషులో వ్యాసం రాయాల్సి ఉంటుంది. జిల్లాలోని 15 నుంచి 20 ఏళ్లలోపు యువతీయువకులు పాల్గొనవచ్చన్నారు. జిల్లాస్థాయి ప్రథమస్థానంలో నిలిచిన వారిని రాష్ట్రస్థాయిపోటీలకు పంపుతారు. రాష్ట్ర స్థాయి విజేతలు జాతీయస్థాయి పోటీలకు హాజరవుతారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రశంశాపత్రాలు అందజేస్తారు.